ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

# SUPHALA AKSHARAM

SATURDAY 15TH NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 225 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 15 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 225 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మొదటి రోజు టీమిండియాదే..

- తొలి టెస్ట్‌లో సమష్టిగా రాణించిన భారత్
- సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 159 ఆలౌట్
- వికెట్ నష్టానికి 37 పరుగులు చేసిన భారత్

రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా సౌతాఫ్రికాతో జరుగుతున్న తొలి మ్యాచ్ టీమిండియా పట్టుబిగించే దిశగా సాగుతోంది. కోల్‌కతా వేదికగా శుక్రవారం ప్రారంభమైన ఈ టెస్ట్‌లో భారత్ సమష్టిగా రాణించింది. దాంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 37 పరుగులు చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్(12) విఫలమైనా.. కేఎల్ రాహుల్59 బంతుల్లో 2 ఫోర్లతో 13 బ్యాటింగ్), వాషింగ్టన్ సుందర్(38 బంతుల్లో 6 నాటౌట్) క్రీజులో ఉన్నారు. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సెన్ ఒక వికెట్ తీసాడు.




## రాజకీయాల్లో గెలుపోటములు సహజం

- ఓటమితో కుంగిపోయే పరిస్థితి లేదు
- ప్రతిపక్షపార్టీగా కొట్‌ఆడుతూనే ఉంటాం
- జూబ్లీహిల్స్ ఓటమిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,నవంబర్14(అక్షరం న్యూస్)
రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, జూబ్లీహిల్స్ ఓటమితో కుంగిపోయేదిఇ లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి

➤ మిగతా 2వ పేజిలో..

## నియోజకవర్గం ప్రజల వెన్నంటే ఉంటా

**విజయం అందించిన ప్రజలకు నవీన్ కృతజ్ఞతలు**

హైదరాబాద్,నవంబర్14 నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల నమ్మకాన్ని వమ్ము చేయనని జూబ్లీహిల్స్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం నవీన్ యాదవ్ శుక్రవారం యూసుఫ్‌గూడలో విలేకర్లతో మాట్లాడుతూ.. అధిక బ్జడెట్ తీసుకువచ్చి.. జూబ్లీహిల్స్‌ను మరింత అభివృద్ధి చేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. భారీ మెజార్టీతో తనను జూబ్లీహిల్స్ ప్రజలు గెలిపించారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలుపించినందుకు ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు పాదాభివందనం చేస్తున్నట్లు చెప్పారు. ఎంతో కష్టపడి జూబ్లీహిల్స్ కార్యకర్తలు తనను గెలిపించుకున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే తన ఎజెండా అని పేర్కొన్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ పార్టీ గెలిచిన సమయంలో కక్ష పూరిత రాజకీయాలు చేశారని గుర్తు చేశారు. కానీ తాను అలాంటి రాజకీయాలు చెయ్యనన్నారు. అందరితో కలుపుకొని వెళ్లి.. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. మన ప్రాంత సమస్యలు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. తనను, తన కుటుంబం వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తూ ఓట్లు అడిగారని.. అందుకు జూబ్లీహిల్స్ ప్రజలు గట్టిగా సమాధానం ఇచ్చారన్నారు.

# జూబ్లీహిల్స్‌లో ప్రజలు విలక్షణమైన తీర్పు

- గత రెండేళ్ల మా పాలనను గమనించి ఓటేశారు
- ఈ విజయంతో మా బాధ్యత మరింత పెరిగింది
- హైదరాబాద్ అభివృద్ధిలో ఇక మరింత దూకుడు
- విపక్షాలు విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలి
- రాష్ట్ర సమస్యల పరిష్కారంలో కిషన్ రెడ్డి సహకరించాలి
- సచివాలయానికి రావాలని స్వయంగా ఆహ్వానిస్తున్నా
- కెటిఆర్,హరీష్ రావులు బాధ్యతాయుత పాత్ర నిర్వహించాలి
- గెలుపొందిన నవీన్ యాదవ్‌కు సన్మానం
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ వెల్లడి



హైదరాబాద్,నవంబర్14 (అక్షరం న్యూస్)
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించి.. అభినందనలు తెలిపారు. ఎన్ని ఓటములు వచ్చినా .. కాంగ్రెస్ పార్టీ ప్రజల మధ్య మనుగడ సాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉంటే ప్రజాసమస్యలు పరిష్కరించడం, ప్రతిపక్షంలో ఉంటే ప్రజల సమస్యలపై పోరాడడం కాంగ్రెస్ విధానమని

➤ మిగతా 2వ పేజిలో..



## కాంగ్రెస్ పార్టీలో మరోసారి చీలిక వచ్చే అవకాశం

- బీహార్ ఫలితాలే ఇందుకు నిదర్శనం
- దేశం పట్ల ఆ పార్టీకి విజన్ లేదు
- విధ్వంస రాజకీయాలను నమ్ముకున్న కాంగ్రెస్
- ఓట్ చోరీ పేరుతో ఎన్నికల సంఘంపై ఫిర్యాదులు
- బీహార్ తరవాత ఇప్పుడు తమ దృష్టి ఇక బెంగాల్‌పైనే
- బిజెపి కార్యక్రమంలో విజయోత్సాహంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,నవంబర్14(అక్షరం న్యూస్)
కాంగ్రెస్ పార్టీలో మరోసారి చీలిక వచ్చే అవకాశం ఉందని ప్రధానమంత్రి జోస్యం చెప్పారు. కాంగ్రెస్ భాగస్వామ్యులు ఈ విషయాన్ని గ్రహించాలని హెచ్చరించారు. బిహార్‌లో ఎన్డీయే మూడింట రెండు వంతులకు పైగా సీట్లు గెలుచుకుని రికార్డు స్థాయి విజయం సాధించడంతో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఢిల్లీలోని ప్రధాన కార్యాలయంలో

➤ మిగతా 2వ పేజిలో..



## వచ్చే ఎన్నికల్లో వందసీట్లు సాధిస్తాం

**జూబ్లీహిల్స్ విజయంపై పిసిసి చీఫ్**

నిజామాబాద్,నవంబర్14 వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 100 సీట్లు గెలుస్తుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలవడంతో నిజామాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నేరవేరుస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపు కాంగ్రెస్ పాలనకు నిదర్శమని పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ కార్యకర్తల విజయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ వరుస విజయాలు సాధిస్తోందన్నారు. వచ్చే 8 ఏండ్లు తెలంగాణలో మేమే అధికారంలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటింగ్ శాతం తక్కువ నమోదు కావడం అవ్వడం బాధాకరమన్నారు. ఓటింగ్ శాతం తగ్గడం మంచి పరిణామం కాదని అన్నారు. యువత ఓటు హక్కును వినిగించుకోలేదన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవాలని.. ప్రజాస్వామ్యంలో

➤ మిగతా 2వ పేజిలో..

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జయభేరి

- భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు
- రెండోస్థనంలో నిలిచిన మాగంటి సునీత
- డిపాజిట్ కోల్పోయిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్14 హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి, బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్లకుపైగా మెజార్టీతో ఆయన గెలుపొందారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే ఇది అత్యధిక మెజార్టీ కావడం గమనార్హం. ఇకపోతే ఈ స్థానంలో పోటీచేసిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. ఓట్ల లెక్కింపు మొదలైన దగ్గరి నుంచే నుంచే నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. రౌండ్ రౌండ్‌కూ అది మరింత పెరిగింది. ఏ ఒక్క రౌండ్‌లోనూ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆధిక్యం దక్కించుకోలేకపోయారు. పదిరౌండ్లలోనూ ఆధిక్యం నిలుపుకోవడం విశేషం. ఈ విజయంతో నవీన్ యాదవ్ నయా రికార్డ్ సృష్టించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వ్యక్తిగా ఘనత సాధించారు. జూబ్లీహిల్స్ నియోజవర్గంలో ఇప్పటివరకు అత్యధిక మెజార్టీ పీజేఆర్ కుమారుడు విష్ణు పేరిట(2009లో 21,741) ఉండేది. ఇక, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ 2014లో 9,242, 2018లో 16,004, 2023లో 16,337 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తాజాగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప



ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,658 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించి నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తిగా రికార్డ్ క్రియేట్ చేశాడు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికను రాష్ట్రంలో ప్రధాన పార్టీలైనా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్ తరుపున స్థానికుడు నవీన్ యాదవ్ బరిలోకి దిగగా.. బీఆర్ఎస్ గోపినాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయించింది. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేశారు. హోరాహోరీగా సాగిన ఈ పోరులో చివరకు అధికార కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కంటోన్మెంట్ మాదిరిగానే జూబ్లీహిల్స్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. ఈ గెలుపు రేవంత్‌రెడ్డి సర్కార్‌కు, కాంగ్రెస్ శ్రేణులకు ఎంతో ఉత్సాహానిచ్చింది. నవీన్ యాదవ్ విజయాన్ని ఈసీ అధికారికంగా

➤ మిగతా 2వ పేజిలో..

# జూబ్లీహిల్స్‌లో ప్రజలు విలక్షణమైన తీర్పు

➢ మొదటి పేజీ తరువాయి

అన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత హైదరాబాద్ ప్రజల్లో కాంగ్రెస్‌పై నమ్మకం పెరుగుతోందని అన్నారు. అందుకు జూబ్లీహిల్స్‌లో విజయం నిదర్శనమని, విజయం అందించిన ప్రజలకు ఈ సందర్భంగా సీఎం ధన్యవాదాలు తెలిపారు. నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు సరైన ఫలితాలు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39శాతం ఓట్లు వచ్చాయి. 6 నెలల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాకు ఓట్లశాతం 42కు పెరిగింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు 51శాతం ఓట్లను ప్రజలు ఇచ్చారు. సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారు. గెలుపోటములకు కాంగ్రెస్ పొంగిపోదు, కుంగిపోదు. ప్రజల తరఫున నిలబడటం, పోరాడటమే కాంగ్రెస్ కర్తవ్యం అని అన్నారు. రాష్ట్ర ఆదాయంలో 65శాతం వరకు హైదరాబాద్ నుంచే వస్తోంది. నగరానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా మరింత అభివృద్ధి చేస్తాం. హైదరాబాద్‌ను సమస్యల రహిత నగరంగా తీర్చి దిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కేంద్రం నుంచి నిధులు రాకుండా కిషన్‌రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారు. మెట్రో, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు అనుమతులను అడ్డుకుంటున్నారని మరోమారు ఆరోపించారు. కిషన్‌రెడ్డి ఎంపీ నియోజకవర్గంలోనే భాజపాకు బాగా ఓట్లు తగ్గాయి. భాజపా ఓట్లు 65వేల నుంచి 17 వేలకు ఎందుకు తగ్గాయో కిషన్‌రెడ్డి ఆలోచించాలి. ఆయన వ్యవహార శైలిని ప్రజలు గమనించారు. భూ కంపానికి ముందు వచ్చే ప్రకంపనగా జూబ్లీహిల్స్ ఫలితాన్ని చూడాలన్నారు. తీరు మారకుంటే భూకంపం వంటి ఫలితాలు భాజపాకి వస్తాయని హెచ్చరించారు. రాజకీయాలు మాని.. రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చే బాధ్యత కేంద్రమంత్రులు, భాజపా ఎంపీలపై ఉంది. అసూయ తగ్గించుకోవాలని ప్రతిపక్ష నేతకు సూచిస్తున్నా. అధికారం పోయినా.. కేటీఆర్‌లో అహంకారం, అసూయ పోలేదు. పదవులు ఎవరికీ శాశ్వతం కావు. కేటీఆర్ తన అహంకారాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది. మనం ఇంకా చాలా ఏళ్లు రాజకీయాలు చేయాల్సి ఉంది. ఫేక్ న్యూస్ రాయించి.. ఫేక్ సర్వేలు చేయించుకొని భ్రమలో బతకొద్దని కెటిఆర్‌కు సూచించారు. భారత రాష్ట్ర సమితి ఓడిపోతుంది.. భాజపాకు డిపాజిట్ రాదని ముందే చెప్పానని ఫలితం అలాగే వచ్చిందన్నారు. అయితే కొందరు మీడియా వారు అత్యుత్సాహంతో బిఆర్‌ఎస్ గెలవ బోతోందని ప్రచారం చేశారని, అది వారి విజ్ఞతకే వదిలివేస్తున్నానని అన్నారు. జూబ్లీహిల్స్‌లో మాకు మద్దతు ఇచ్చిన ఎంఐఎంకు ధన్యవాదాలని, అసదుద్దీన్ ఒవైసీ బ్రదర్స్‌కు కాంగ్రెస్ కార్యకర్తల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.. ఆయా రాష్ట్రాల పరిస్థితులను బట్టి పొత్తులు, మద్దతు ఉంటుంది. బిహార్ ఫలితాలను ఇంకా నేను సమీక్షించలేదని, దానిపై తరవాత స్పందిస్తానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఈనెల 17న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. కేసీఆర్ ప్రస్తుతం క్రియాశీల రాజకీయాల్లో లేరు, ఆయన ఆరోగ్యం కూడా అంతగా సహకరించడం లేదు. కేసీఆర్ గురించి ఇప్పుడు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలిస్తుంది.. మార్పు చేసి చూపిస్తాం అని సీఎం రేవంత్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో పోలైన ఓట్లలో దాదాపు 51 శాతం కాంగ్రెస్‌కి, 38 శాతం ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్‌కు, 8 శాతం బీజేపీకి వచ్చాయన్నారు. దీని ద్వారా గత రెండేళ్ల తమ పాలనను ప్రజలు పరిశీలిస్తున్నట్లు స్పష్టమైందన్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు వస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలుపుతో తమ బాధ్యత పెంచిందన్నారు. ప్రజల మన పనితీరును గమనించి తీర్పు ఇచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో అనేక సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. అయితే తమపై బీఆర్‌ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం ఎవరి పాత్ర వారు పోషిద్దామని ప్రతిపక్షాలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. హైడ్రా, ఈగల్ వంటివి ప్రజల కోసం తీసుకు వచ్చామన్నారు. కానీ వాటిపైనే ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్ దుష్ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఈ విష ప్రచారం ఆపాలంటూ బీఆర్‌ఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి బీఆర్‌ఎస్ అడ్డుతగులుతోందన్నారు. జూబ్లీహిల్స్‌లో తమ గెలుపు రెండేళ్ల పాలనకు ప్రతిఫలమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇప్పటికైనా అర్థం చేసుకుని సహకరించాలంటూ బీఆర్‌ఎస్, బీజేపీలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఎవరి పాత్ర ఏంటో, ఎవరి బాధ్యత ఏమిటో ప్రజలు స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అనుచిత భాషతో అబద్దాలను బీఆర్‌ఎస్ ప్రచారం చేసిందని తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌లను నియంత్రించడానికి ఈగల్ ఫోర్స్ తీసుకు వచ్చామని వివరించారు. కబ్జాలను అడ్డుకోవడానికి హైడ్రా తీసుకువచ్చామన్నారు. అయితే నగరాభివృద్ధికి బీఆర్‌ఎస్ సహకరించకపోగా అడ్డుపడుతోందన్నారు. తాము ఎన్నికలప్పుడే రాజకీయ విమర్శలు చేస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సచివాలయానికి రండంటూ ఆహ్వానించారు. కేంద్రంలో పెండింగ్ ఉన్న రాష్ట్ర అంశాలపై చర్చిద్దామంటూ కిషన్ రెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్ వివరాలపై ఉన్నతాధికారులతో సమీక్షించి.. నివేదిక సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు సీఎం రేవంత్ ఈ సందర్భంగా ఆదేశించారు. మీడియా సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో మరోసారి చీలిక వచ్చే అవకాశం

➢ మొదటి పేజీ తరువాయి

ప్రధాని శుక్రవారం సాయంత్రం మాట్లాడారు.కాంగ్రెస్ ఎన్నికల కమిషన్‌ను తప్పుపడుతోందని, తప్పుడు ఫిర్యాదులు చేస్తోందని, ఓట్ చోరీ వంటి నిరాధార అంశాలను లేవనెత్తుతూ ప్రజలను కులం, మతం పేరుతో విభజిస్తోందని ప్రధాని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి దేశం పట్ల సానుకూల విజన్ లేదన్నారు. అదొక ముస్లింలీగ్ మావోయిస్ట్ కాంగ్రెస్ (ఎంఎంసీ)లా మారిందని చెప్పారు. కాంగ్రెస్ ఎజెండా మొత్తం ఈ అంశంపైనే నడుస్తోందని అన్నారు. ఈ కారణంగానే కాంగ్రెస్‌లో ఒక కొత్త బ్రాంచ్ ఆవిర్భవించబోతోందని, అది కాంగ్రెస్ నెగిటివ్ పాలిటిక్స్ కంటే కూడా దారుణంగా ఉండొచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నెగిటివ్ పాలిటిక్స్‌పై ఆ పార్టీ మిత్రులు, మద్దతుదారుల్లో కూడా ఆలోచన మొదలైందని, కాంగ్రెస్ తనకు తాను మునగడంతో పాటు తమందరినీ ముంచేస్తుందనే ఆందోళనలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. బిహార్ ప్రజలు ఎన్డీయేకు ప్రచండ విజయం అందించారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఫిర్ ఏక్ బార్.. ఎన్డీయే సర్కార్ అంటూ నినదిస్తూ మరోసారి అభివృద్ధికే పట్టం కట్టారన్నారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ నారాయణ్, కర్పూరి ఠాకూర్‌కు నివాళులర్పించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభంజనం సృష్టించిన నేపథ్యంలో దిల్లీలోని భాజపా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ప్రధాని ప్రసంగించారు. ఈ విజయం బిహార్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు తమలో ఉత్సాహాన్ని నింపిందన్నారు. కొన్ని పార్టీలు 'ముస్లిం-యాదవ్-' అనే బుజ్జగింపు సూత్రాన్ని రూపొందించినప్పటికీ.. తమ అపూర్వ విజయాన్ని మహిళలు, యువత అనే కొత్త 'ఎంవై ' కలయిక సుస్థిరం చేసిందన్నారు. బిహార్‌లో విజయం కోసం అద్భుతంగా కృషిచేసిన ఎన్డీయే నేతలు, సీఎం నీతీశ్ కుమార్ నాయకత్వాన్ని ప్రధాని అభినందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. మరోసారి జంగల్ రాజ్ రావొద్దని యువత నిర్ణయించుకున్నారు. బిహార్ అసెంబ్లీ విజయం.. భారత ప్రజాస్వామ్య విజయం. గతంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో మధ్యాహ్నం 3గంటల వరకే పోలింగ్ జరిగేది. ఈసారి ఎలాంటి ఘర్షణలు జరగకుండా జరిగాయి. గతంలో 1500 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ జరిగేది.. కానీ ఈసారి ఒక్క చోట కూడా ఆ అవసరం రాలేదు. గంగానది బిహార్ నుంచి బెంగాల్‌కు ప్రవహిస్తుంది. పశ్చిమ బెంగాల్‌లో భాజపా విజయానికి బిహార్ విజయం మార్గం సుగమం చేసింది. బెంగాల్ నుంచి జంగల్ రాజ్‌ను తొలగిస్తాం. బిహార్ తన యువతకు కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలు అందించడం ద్వారా ప్రపంచానికి తన శక్తిని నిరూపించుకుంటుంది. కాంగ్రెస్ పార్టీ ఒక పరాన్న జీవి ఆ పార్టీ మిత్ర పక్షాలను హెచ్చరించాను. కాంగ్రెస్‌కు దేశం పట్ల సానుకూల విజన్ లేదు. అదొక 'ముస్లింలీగ్ మావోయిస్టు కాంగ్రెస్‌లా మారింది. ఛఠ్ పూజ గొప్ప సంప్రదాయానికి యునెస్కో గుర్తింపు తీసుకొచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుంది. ఎన్నికల్లో రికార్డు స్థాయిలో ఓటు వేయడం ద్వారా ప్రజాస్వామ్యం, ఎన్నికల కమిషన్‌పై విశ్వాసం ఉంచినందుకు ప్రజలకు అభినందనలు.

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి ఓటు వేశారని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి అపూర్వ విజయాన్ని అందిస్తూ ఇచ్చిన తమ తీర్పుతో 'జంగల్ రాజ్'కు బిహార్‌లో ప్రవేశం లేదనే బోర్డు పెట్టారన్నారు. హరియాణా, మహారాష్ట్ర, దిల్లీ.. ఇప్పుడు బిహార్ వంటి వరుస ఎన్నికల్లో ప్రజలు ప్రధాని మోదీపై అచంచలమైన విశ్వాసాన్ని చూపించారని ప్రశంసించారు. గతంలో చేసిన తప్పులను మళ్లీ చేయకూడదని ప్రజలు నిశ్చయించుకున్నారని.. అందుకే వరుస ఎన్నికల్లో భాజపాకు ఓటు వేస్తున్నారన్నారు. ఇండి కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ రాఘోపూర్ సీటులో భాజపా అభ్యర్థిపై కేవలం 14,532 ఓట్ల తేడాతోనే విజయం సాధించారన్నారు. డబుల్ ఇంజిన్ పాలన, సీఎం నీతీశ్ కుమార్ సుపరిపాలనకు అనుకూలంగా బిహార్ తీర్పు స్పష్టమైన సందేశమని పేర్కొన్నారు. విపక్షాలు విభజన, బుజ్జగింపు రాజకీయాలకు ప్రయత్నించినా.. ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పారన్నారు. అన్ని వర్గాల ప్రజలూ ఎన్డీయేకు ఓటేశారని.. ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో తమకు ఓటు వేసినట్లు తెలిపారు. విపక్షాలు బిహార్ ప్రజలను, ఛఠ్ సంప్రదాయాన్ని అవమానించాయని అందుకే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఈ సభలో మోదీని నేతలు గజమాలతో సత్కరించారు. ఈ సభలో కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌ను భ్రష్టుపట్టించిన కెటిఆర్

### కెటిఆర్ నాయకత్వంలో హరీష్ పనిచేస్తారో లేదో

### కాంగ్రెస్ విజయంపై మంత్రి వివేక్ వ్యాఖ్యలు

హైదరాబాద్,నవంబర్14 ఐటీ మంత్రిగా కేటీఆర్ పదేళ్లు జూబ్లీహిల్స్‌ను భ్రష్టు పట్టించిందని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. కేటీఆర్ నాయకత్వంలో పనిచేయాలో లేదో హరీశ్ ఆలోచించుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం పొందడంతో మంత్రి వివేక్ మాట్లాడారు. పదేళ్లలో జూబ్లీహిల్స్‌ను బీఆర్‌ఎస్ పట్టించుకోలేదని.. మున్సిపల్ మంత్రిగా పదేళ్లు కేటీఆర్ ఏం చేయలేదన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలకు మేం చేసి సంక్షేమం, అభివృద్ధిని ప్రచారం చేయడంతో పాటు బీఆర్‌ఎస్ వైఫల్యాలను ప్రధానంగా వివరించామని తెలిపారు. బీఆర్‌ఎస్ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు సెంటిమెంట్‌కు కాకుండా అభివృద్ధికి పట్టం కట్టారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో జీహెచ్‌ఎంసీలో కాంగ్రెస్ స్ట్రాంగ్‌గా అవుతుందన్నారు. బీజేపీ అయితే కనీసం పోటీలో కూడా లేదు. జూబ్లీహిల్స్‌లో కమలం పార్టీ కనుమరుగైపోయింది. ఆ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కే అవకాశం లేదు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో సహా ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యం కనబర్చడం కాంగ్రెస్ పనతీరుకు నిదర్శనమని వివేక్ అన్నారు.

## జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక

అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది

ఓటమితో బిఆర్‌ఎస్ అభ్యర్థి సునీత ఆరోపణ

హైదరాబాద్,నవంబర్14 జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక జరిగిందని బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది అని ఆమె అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందారు. ఈ నేపథ్యంలో మాగంటి సునీత తనదైన శైలిలో స్పందించారు. ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆమె మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్ చేసి గెలిచిందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఉప ఎన్నిక నిర్వహణలో ఎన్నికల సంఘం (ఈసీ) విఫలమైందన్నారు. కాంగ్రెస్‌ది అసలు గెలుపే కాదని.. నైతికంగా తానే గెలిచానని ఈ సందర్భంగా మాగంటి సునీత స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. 24, 658 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇక ఈ ఉపఎన్నికలో బీజేపీ డిపాజిట్ గల్లంతయింది. ఏడాది జూన్ 8వ తేదీన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ నేత మాగంటి గోపినాథ్ తీవ్ర అనారోగ్యంతో మరణించారు. దీంతో ఈ నియోజకవర్గం ఉప ఎన్నిక అనివార్యమైంది.

## వచ్చే ఎన్నికల్లో వందసీట్లు సాధిస్తాం

ఓటు అనేది ఎంతో విలువైనదని తెలిపారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్‌ఎస్, బీజేపీ కుమ్మక్కు అయ్యాయని ఆరోపించారు. బీఆర్‌ఎస్ గెలుపు కోసం బీజేపీ పని చేసిందన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్ రెండు పార్టీలు ఒక్కటైనా.. కాంగ్రెస్ పార్టీ మంచి మెజార్టీతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం కాంగ్రెస్ కార్యకర్తలకు అంకితం ఇస్తామని ప్రకటించారు.

## ఉగ్రవాదులకు గట్టి హెచ్చరిక

### ఢిల్లీ బాంబర్ ఉమర్ ఇల్లు పేల్చివేత

శ్రీనగర్,నవంబర్14( దిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడుకు కారణమైన ముష్కరుడు డాక్టర్ ఉమర్ నబీ ఇంటిని భద్రతా బలగాలు పేల్చి వేశాయి. దేశద్రోహానికి పాల్పడ్డ ఈ దుండగుడి ఇంటిని పేల్చేయడం ద్వారా గట్టి సమాధానం ఇవ్వాలని, గట్టి సందేశం ఇవ్వాలని నిర్ణయించారు. ఢిల్లీ పేలుడు ఘటన దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎర్రకోట వద్ద పేలుడు చోటుచేసుకున్న కారును నడిపిన ప్రధాన నిందితుడు డాక్టర్ ఉమర్ నబీ ఇంటిని భద్రతా దళాలు పేల్చివేశాయి. జమ్మూకశ్మీర్ పుల్వామాలోని అతడి ఇంటి వద్ద గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ కూల్చివేత ప్రక్రియను చేపట్టినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. దిల్లీ పేలుడుపై కొనసాగుతోన్న దర్యాప్తులో భాగంగా ఉమర్ ఇంటిని ధ్వంసం చేసినట్లు తెలిపాయి. సోమవారం ఎర్రకోట వద్ద జరిగిన పేలుడులో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. హ్యుందాయ్ ఐ20 కారు కారణంగానే ఈ పేలుడు జరిగిందని అధికారులు గుర్తించారు. పలు సీసీటీవీ దృశ్యాల ఆధారంగా దీన్ని డాక్టర్ ఉమర్ నబీ నడిపినట్లు కనుగొన్నారు. కారులో దొరికిన ఆనవాళ్లను అతడి కుటుంబసభ్యుల డీఎన్‌ఏతో పరీక్షించగా.. కారు నడిపింది ఉమరే అని తేల్చారు. ఈ పేలుడులో అతడు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు నిర్ధరించారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను అధికారులు ఛేదిస్తున్న క్రమంలో ఈ పేలుడు ఘటన చోటుచేసుకుంది. నిందితుడు ఉమర్‌కు ఈ మాడ్యూల్‌తో సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఉగ్ర నెట్‌వర్క్ వెనుక ఎవరున్నారనే దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జయభేరి

➢ మొదటి పేజీ తరువాయి

ప్రకటించాల్సి ఉంది. భారత రాష్ట్ర సమితి, భాజపా అభ్యర్థులకు 2023 ఎన్నికల కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. భాజపాకు డిపాజిట్ గల్లంతైంది.వ్యూహాత్మకంగా వ్యవహరించిన సీఎం రేవంత్ కాంగ్రెస్ విజయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకు దగ్గరుండి పర్యవేక్షించారు. మైనార్టీల్లో మరింత పట్టుకోసం పోలింగ్‌కు కొద్దిరోజుల ముందే అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టారు. డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు అప్పగించి సమన్వయం చేశారు. క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి శ్రేణుల్లో జోష్ నింపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేలా సీఎం చర్యలు చేపట్టారు. ఇకపోతే నవీన్ యాదవ్ 2009లో యూసుఫ్‌గూడ డివిజన్ ఎంఐఎం పార్టీ నుంచి కార్పొరేటర్‌గా నిలిచి తెదేపా అభ్యర్థి మురళీగౌడ్ చేతిలో ఓటమిపాలయ్యారు. 2014లో ఎంఐఎం తరఫున జూబ్లీహిల్స్ నియోజకవర్గం పోటీ చేసి 41,656 ఓట్లు(25.19శాతం ) సాధించి రెండో స్థానంలో నిలిచారు. 2015లో ఎంఐఎం అభ్యర్థిగా రహ్మత్‌నగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్ పోటీచేసి ఓడిపోయారు. 2018లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 18,817 ఓట్లు సాధించారు. 2023 నవంబరు 15న అప్పటి పీసీసీ అధ్యక్షుడైన రేవంత్‌రెడ్డి సమక్షంలో నవీన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## రాజకీయాల్లో గెలుపోటములు సహజం

➢ మొదటి పేజీ తరువాయి

మాగంటి సునీతపై సుమారు 25వేల ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఈ సందర్భంగా కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు. ఈ ఉప ఎన్నిక పార్టీకి కొత్త ఉత్సాహాన్ని, బలాన్ని ఇచ్చిందని రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయం బిఆర్‌ఎస్ మాత్రమేనని ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు. ఇకపైనా ప్రజా సమస్యలపై తమ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.. మరింత బలంగా పనిచేద్దాం. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే వరకూ శ్రమిద్దాం' అని అన్నారు వ్యక్తిగత సమస్యలు ఉన్నా, పార్టీ నాయకులు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో విజయం కోసం నిర్విరామంగా పనిచేశారు. వారికి పేరు పేరునా ధన్యవాదాలు. ప్రతి బూత్‌లో స్థానిక నాయకత్వం బాగా పనిచేసింది. మాగంటి సునీతకు రాజకీయ అనుభవం లేకపోయినా ఆమె ఎంతో కష్టపడ్డారు. ఒక రకంగా పోరాటమే చేశారు. గత రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బీఆర్‌ఎస్ అద్భుతమైన పాత్ర పోషిస్తోంది. ప్రజా సమస్యలు కేంద్రంగా కొట్లాడుతున్నాం. ఈ ఎన్నికల్లో మాకు ఓటు వేసిన ప్రతి ఓటరుకు ధన్యవాదాలు తెలిపారు. 2014 నుంచి 23 మధ్య మధ్య ఏడు ఉప ఎన్నికలు జరిగాయి. అప్పటి ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఒక్క ఉప ఎన్నికలోనూ గెలవలేదు. మేము ఐదు గెలిచాం. రెండింటిలో ఓడిపోయాం. జీహెచ్‌ఎంసీ ఎన్నికలు వస్తే కూడా ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఒకట్రెండు కార్పొరేట్ సీట్లు మాత్రమే వచ్చాయి. ఈ ఎన్నికల్లో ప్రజల తరఫున వాదనను బలంగా వినిపించగలిగాం. ప్రజా సమస్యలు, ఆరు గ్యారెంటీల అమలు వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాం. కుల, మత రాజకీయాలు, అసభ్య పదజాలం ఉపయోగించలేదు. చాలా హుందాగా పోరాటం చేశాం. ప్రజలకు అవసరమైన పాయింట్లు మాత్రమే చర్చకు పెట్టాం. పదేళ్లు ప్రభుత్వం నడిపిన ఒక జవాబుదారీ పార్టీగా జూబ్లీహిల్స్‌కు ఏం చేశారంటే. రూ.5వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశాం అని వివరించారు. జాతీయ స్థాయిలో చూస్తే బిహార్‌లో కాంగ్రెస్ ఉనికి కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఈ ఎన్నిక భారత రాష్ట్ర సమితికి చిన్న సెట్ బ్యాక్ మాత్రమే. ఫలితాలను సమీక్షించుకుంటాం. ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం కూడా ఉందన్నారు. ఓటమికి సాకులు వెతకడం లేదు. చర్చ జరగాలని కోరుకుంటున్నాం. ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయమై బెంగాల్‌లో హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలో కూడా పది చోట్ల ఉపఎన్నికలు రావాల్సిందే. ఒక్క ఉప ఎన్నికకే కాంగ్రెస్ ఇన్ని ఆపసోపాలు పడింది. పది చోట్ల ఉపఎన్నికలు జరిగితే సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలను తీసుకొస్తారేమో అని కేటీఆర్ అన్నారు.

## బీహార్‌లో ప్రజాతీర్పును గౌరవిస్తాం

### కర్నాటక సిఎం సిద్దరామయ్య

బెంగళూరు,నవంబర్14( బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్నది. అధికార ఎన్డీయే అక్కడ ఏకంగా 200 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నది. అంటే మ్యాజిక్ ఫిగర్‌ను దాటింది. కానీ ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కేవలం 43 స్థానాల్లో మాత్రమే లీడ్ దక్కించుకుంది. ఈ నేపథ్యంలో బీహార్ ఎన్నికల ఫలితాల సరళిపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించిన అనంతరం సీఎం సిద్ధరామయ్య తిరిగి వెళ్తుండగా మీడియా పలుకరించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సరళిని గుర్తుచేసింది. దాంతో ప్రజా తీర్పును తాము గౌరవిస్తామని చెప్పారు. అనంతరం నెహ్రూ గురించి ఆయన మాట్లాడారు. దేశం కోసం నెహ్రూ ఎన్నో త్యాగాలు చేశారని అన్నారు. నెహ్రూ పంచవర్ష ప్రణాళికలను రూపొందించి దేశాభివృద్ధి కోసం కృషిచేశారని సిద్ధరామయ్య చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడంలోనూ నెహ్రూ చేసిన కృషిని మరువలేమని అన్నారు.

# ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన మున్సిపల్ కమిషనర్



పెద్దపల్లి టౌన్ నవంబర్ 14 అక్షరం న్యూస్

పట్టణ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఇటీవల పెద్దపెల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా అన్ని వార్డులో మౌలిక వసతుల కొరకు యూఐడిఎఫ్ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్స్ 62 కోట్ల 23 లక్షల రూపాయలు మంజూరు కావడం పట్ల శుక్రవారం రోజున వారిని మర్యాదపూర్వకంగా కలిసి పెద్దపల్లి పట్టణ ప్రజల తరుపున మరియు పురపాలక సంఘం తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడతూ అడగన్నే పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలియజేసారు అలాగే అతి త్వరలోనే పెద్దపల్లి పట్టణంలోని అన్ని వార్డుల్లో పనులను ప్రారంభించుకోవడం జరుగుతుందని పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి సహకరిస్తున్న పట్టణ ప్రజలకు పూర ప్రముఖులకు వ్యాపారస్తులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్ టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి టౌన్ నవంబర్ 14 అక్షరం న్యూస్

గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ఏ లాస్య ప్రియ, ఏ మహిమ 9వ తరగతి మహారాష్ట్రలో ఈ నెల 7నుండి 9 వరకు జరిగిన జాతీయస్థాయి సాఫ్ట్ బేస్ బాల్ క్రీడలో ద్వితీయ స్థానం గెలుపొంది, తెలంగాణకు, పెద్దపెల్లి జిల్లాకు పేరు తెచ్చారు. ఈ విషయం పట్ల జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష విద్యార్థులను వారి కృషిని, పట్టుదలని, అభినందించారు. ఈ అభినందనకు గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ జాతీయ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయిలో కూడా విద్యార్థులు రాణించాలని, క్రీడల పట్ల ఆసక్తి నైపుణ్యాలు పెంపొందాలని, కలెక్టర్ ప్రశంసపైన సంతోషాన్ని వ్యక్తం చేసి, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, కోచ్ అజయ్ కుమార్ పాల్గొన్నారు

# టీఆర్పీ జిల్లా అధ్యక్షుడిగా కాసిపేట ఉదయ్ నియామకం

- జిల్లా ప్రధాన కార్యదర్శిగా చల్ల సాయి కృష్ణ



పెద్దపల్లి టౌన్ నవంబర్ 14 అక్షరం న్యూస్

తెలంగాణ రాజ్యాధికార పార్టీ పెద్దపల్లి జిల్లా నూతన కమిటీని శుక్రవారం ప్రకటించింది. పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న జారీ చేసిన ఉత్తర్వుల మేరకు, మంథని ఉప్పట్ల గ్రామానికి చెందిన కాసిపేట ఉదయ్ ని జిల్లా అధ్యక్షుడిగా, సుల్తానాబాద్ పట్టణానికి చెందిన చల్ల సాయి కృష్ణను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు పార్టీ ప్రకటించింది. గతంలో తీన్మార్ మల్లన్న టీమ్‌లో జిల్లా ఉపాధ్యక్షుడిగా విస్తృత కార్యక్రమాలు, పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన అనుభవం ఉదయ్‌కి ఉందని ఆయనకు ఈ కీలక పదవి కట్టబెట్టడం ద్వారా జిల్లాలో పార్టీ కార్యకలాపాలు మరింత ఊపందుకుంటాయని పార్టీ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి. ఈ సందర్భంగా మాట్లాడిన కాసిపేట ఉదయ్, తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన టి.ఆర్.పి వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్నకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రత్యేక కార్యాచరణతో జిల్లాలో పార్టీని ముందుకు తీసుకెళ్తానని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ సత్తా చాటే విధంగా మండల స్థాయి కమిటీలతోపాటు సభలు, సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై ఉద్యమిస్తామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులను తెలంగాణ రాజ్యాధికార పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గుండావేణ స్వామి,అడ్లూరి గంగారం,శివ దాస్,పోల్ దాసరి రాజయ్య, పూరెల్ల శ్రీనివాస్ గౌడ్,భూపెల్లి ప్రసాద్,బెజ్జంకి రమేష్,కందికట్ల రమేష్,మారుతి,మురళి, సాయి,ప్రవీణ్,నర్ల శ్రీనివాస్,నర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- సెర్ప్ కార్యకలాపాల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్-14 అక్షరం న్యూస్‌బీ

జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సెర్ఫ్ కార్యకలాపాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మహిళ సంఘాలు బలోపేతం ఏవిధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రతి మహిళా సంఘం ఆదాయ మార్గాలు పెంచుకునేందుకు కృషి చేయాలని అన్నారు. నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ లో ఎంట్రీ చేయాలని అన్నారబ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాల రికవరి వసూలు 100% చేయాలని, జిల్లాలో ఎన్.పి.ఏ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్దిదారులకు బ్యాంకు లింకేజీ రుణాల అందించాలని, ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సహకరించాలని అన్నారు. స్త్రీనిధి రుణాల పంపిణీలో రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో పెద్దపల్లి జిల్లా నిలిచినందుకు ఏపిఎం, డిపిఎం లను కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జి గ్రామీణ అభివృద్ధి అధికారి నరేందర్, అదనపు డిఆర్డిఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మనమంతా కలిసి కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- కొత్తపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 14 అక్షరం న్యూస్‌బీ

పిల్లల ఉజ్వల భవిష్యత్తు కల్పించేందుకు మన మంతా కలిసి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్స్ మీటింగ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి పిల్లల భవిష్యత్తు కోసం ప్రణాళికాబద్ధంగా మనమంతా కలిసి పనిచేయాలని అన్నారు. పిల్లల హాజరు, పాఠశాలలో నాణ్యమైన బోధన, ఆంగ్ల బోధన, కెరియర్ గైడెన్స్ వంటి వివిధ అంశాలలో విద్యార్థులకు తోడుగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.పిల్లలు పాఠశాలకు రెగ్యులర్ గా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాలకు విద్యార్థులు రాని పక్షంలో వెంటనే ఫాలో అప్ చేయాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే బోధనలో నాణ్యత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందనీ , పిల్లలకు పాఠ్యాంశాలు, అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులలో కూడా మార్పులు చేస్తున్నామని అన్నారు. పిల్లలు ఎదిగి సమాజంలో గౌరవప్రదమైన జీవితం సాధించేందుకు అవసరమైన అన్ని రకాల సహకారాలు అందించాలని, జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేందుకు ఆంగ్ల భాష పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్, కెరియర్ గైడెన్స్, ఎక్స్పోజర్ విజిట్స్ చాలా అవసరమని అన్నారు. ప్రైవేట్ పాఠశాల లోని విద్యార్థులకు దీటుగా మన పిల్లలకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పేరెంట్ టీచర్స్ మీటింగ్ లకు తల్లిదండ్రులు రెగ్యులర్ గా హాజరు కావాలని కలెక్టర్ కోరారు. పిల్లలపై శ్రద్ధ వహిస్తూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు ఇంటి వద్ద తల్లిదండ్రులు కూడా కొంత బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ కోరారు.అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలోని అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పిల్లలకు నాణ్యమైన భోజనంతోపాటు విద్యను కూడా అందించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 14/అక్షరం న్యూస్ :-

మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శుక్రవారం బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో పాఠశాలకు వచ్చి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం ఎంతగానో ఆకట్టుకుంది. విద్యార్థులు రంగురంగుల దుస్తులు ధరించి పాఠశాలకు వచ్చి పాటలు పాడుతూ, నృత్యాలు వేస్తూ ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ మాట్లాడుతూ " నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు. మీలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోపడతాయి. చదువు మాత్రమే కాదు,సృజనాత్మకత, క్రమశిక్షణ, పరస్పర సహకారం కూడా మీలో పెరగాలి. మీరు నవ్వుతూ, నేర్చుకుంటూ ఎదుగుతూ ముందుకు సాగాలి.గురువులను గౌరవించడం, తల్లిదండ్రుల మాట వినడం, కష్టపడి చదవడం ద్వారా జీవితంలో విజయాలు సాధించవచ్చు" అని చెప్పారు. విద్య పట్ల విద్యార్థులు అభిరుచి పెంపొందించుకోవాలని, స్కూల్ అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగడమే కాకుండా తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని

విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మధుమేహం వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

- పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ
- ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లిలో అవగాహన కార్యక్రమాలు



పెద్దపల్లి, రూరల్ నవంబర్ 14 అక్షరం న్యూస్‌బీ

ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రాగినేడు, రాఘవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మధుమేహ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడినాయి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. వాణిశ్రీ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజలకు మధుమేహం నివారణ, నియంత్రణ మరియు చికిత్సపై వివరమైన అవగాహన కల్పించారు.డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ, "ప్రతి కుటుంబం ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి. మధుమేహం పెరుగుతున్న నేపథ్యంలో సరైన ఆహారం, నియమిత వ్యాయామం, కాలానుగుణ ఆరోగ్య పరీక్షలు చాలా కీలకం" అని తెలిపారు. "ఆరోగ్యకరమైన రేపటి కోసం ౧ కలిసికట్టుగా అవగాహన మరియు కార్యాచరణతో మధుమేహాన్ని జయించుదాం" అనే నినాదంతో వైద్య శాఖ పలు కార్యక్రమాలను చేపట్టినట్లు పేర్కొన్నారు.అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు మరియు ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మధుమేహ నిర్ధారణ పరీక్షలు, అలాగే మధుమేహం నిర్ధారించిన వారికి అవసరమైన మందులను కూడా ఉచితంగా అందిస్తున్నట్లు డాక్టర్ వాణిశ్రీ తెలిపారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్. రాజమౌళి, డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, వైద్య అధికారి డా. లక్ష్మీ భవానీ, రాగినేడు వైద్య అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, రాఘవపూర్ వైద్య అధికారి డాక్టర్ మమత, జిల్లా కోఆర్డినేటర్ టి. రాజేశం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బోడ గుట్ట తండా పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

## అలరించిన పోటీలు

మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 14/అక్షరం న్యూస్ :-బాలల దినోత్సవం సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఎంపీపీ ఎస్ బోడగుట్ట తండాలో వివిధ రకాల పోటీలు నిర్వహించారు. డ్రాయింగ్ పోటీల్లో మొదటి బహుమతి జి కావ్య, రెండవ బహుమతి జి జశ్విత, పాటల పోటీల్లో మొదటి బహుమతి జి సింధు, రెండవ బహుమతి జి రేవంత్, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలో ఆసిత్, జశ్విత, మనీష్, సింధు, రాజేశ్వరి, రేవంత్, వర్షిత్, వసంత నృత్య పోటీల్లో మొదటి బహుమతి జి జశ్విత, రెండో బహుమతి జీ వసంత గెలుపొందారు విద్యార్థులు నెహ్రూ వేషధారణ, పోలీస్, ఆర్మీ, భరతమాత వంటి రకరకాల వేషధారణలతో ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డివి రమణ, ఉపాధ్యాయుడు గనె యాదగిరి, గనె పావన, బానోతు పద్మ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు.



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 14/అక్షరం న్యూస్ :-భారతదేశపు తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్నా హరినాథ్ మాట్లాడుతూ పిల్లలు దేశ భవిష్యత్తు మాత్రమే కాదు, సమాజానికి వెలుగు చూపే దీపాలనీ,వారి ప్రతిభ, కలలు, సృజనాత్మకత దేశ అభివృద్ధికి పునాదులనీ చాటి చెప్పిన పండిట్ నెహ్రూ కి పిల్లలపై ఉన్న ప్రేమ, ప్రగతిశీల ఆలోచనలు మనందరికీ స్ఫూర్తి అని అన్నారు ప్రతి విద్యార్థి ఆనందంగా, ఆరోగ్యంగా, ధైర్యంగా, విద్యలో విశ్వాసంతో ముందుకు సాగాలనీ పిలుపునిచ్చారు. వారి వ్యక్తిత్వ వికాసం, విద్యా అభివృద్ధి, నైతిక విలువల పెంపుకు విద్యార్థులు కృషిచేయాలన్నారు.అనంతరం విద్యార్థులందరికీ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఇంకా ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు గుండు సురేందర్ వీసం నర్సయ్య, వెలమాల భాస్కర్, అప్పాల నాగరాజులు పాల్గొన్నారు.

# ఘనంగా రెయిన్బో పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు




రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 14 అక్షరం న్యూస్:

రామగిరి మండలం కల్వచర్లలోని రెయిన్బో పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఎంతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ఫ్యాన్సీ డ్రెస్ షో ఎంతో అలరించింది విద్యార్థిని విద్యార్థులు ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని నృత్యం తో అలరించారు. పాఠశాల ప్రిన్సిపల్ వెలిశోజు శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 14 నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవం జరుపుకుంటారని చాచా నెహ్రూ యొక్క గొప్పతనాన్ని పిల్లలకు వివరించడం జరిగింది మరియు ఆటలలో గెలుపొందిన పిల్లలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వేడుకలను తిలకించారు.

# ఆయిల్ ఫామ్ పంటపై రైతులకు అవగాహన సదస్సు



పెద్దపల్లి టౌన్ నవంబర్ 14 అక్షరం న్యూస్

ఆయిల్ పంట సాగు విస్తీర్ణం పెంచడం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వ్యవసాయ ఉద్యాన సహకార శాఖ ఆధ్వర్యంలో కునారం రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ప్రాథమిక సహకార సంఘం కూనారం చైర్మన్ పురుషోత్తం ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తమ పరిధిలోని గ్రామాల్లో ఈ రబి కాలనికి 100 ఎకరాల్లో పామాయిల్ పంట సాగు చేపడుతామని రైతులు కొత్తతరం పామాయిల్ పంటను సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చని తన సొసైటీ పరిధిలో ఉన్న రైతులు ముందుకు రావాలని ఆయిల్ పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పండించిన పంటను అమ్ముకోవడానికి ఎటువంటి ఇబ్బందులు ఉండని పంట ఆయిల్ పామ్ పంట అని ఇప్పటికే కాల్వ శ్రీరాంపూర్ మండల్ లో 400 ఎకరాలకు పైగా పామాయిల్ పంట సాగు చేపడుతున్నారని రానున్న రోజుల్లో అధిక మొత్తంలో ఈ పంటను రైతులు సాగు చేయాలని ప్రాథమిక సంఘం చైర్మన్ పురుషోత్తం పేర్కొనడం జరిగింది ఉద్యాన విస్తరణాధికారి రాజశేఖర్ మాట్లాడుతూ ఉద్యానవన శాఖ నుండి రైతులకు 90 శాతం సబ్సిడీతో మొక్కలు అందిస్తున్నామని 100% సబ్సిడీతో ఎస్సీ ఎస్టీ రైతులకు డ్రిప్పు పరికరాలు బీసీ సన్న చిన్న కారు రైతులకు 90% సబ్సిడీతో ఆయిల్ పామ్ పంటకు డ్రిప్పును అందిస్తున్నామని ఆయిల్ పామ్ పంట సాగు చేసే రైతులకు నాలుగు సంవత్సరాలు ఉద్యాన శాఖ నుండి ప్రతి సంవత్సరం ప్రోత్సాహం అందిస్తామని పండించిన పంట అమ్ముకోవడానికి 6 నుంచి 8 నెలల్లో ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ ప్రారంభమవుతుందని ప్రస్తుతానికి మార్కెట్లో టన్నుకు ఆయిల్ ఫామ్ గెల్ల ధర 19700 ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కూనరం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సంకీర్తన గారు ప్రాథమిక సహకార సంఘం కార్యనిర్వాహక అధికారి విజేందర్ గారు ఆయిల్ ఫామ్ అధికారి అజయ్ ప్యాక్స్ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు ప్రజా ప్రతినిధులు రైతులు కంపెనీ స్టాఫ్ పాల్గొనడం జరిగింది

# ఘనంగా బీసీ నేత నరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు



పెద్దపల్లి టౌన్ నవంబర్ 14 అక్షరం న్యూస్

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలను శుక్రవారం పెద్దపల్లిలో ఘనంగా నిర్వహించారు.జిల్లా అధ్యక్షుడు కందుల సదాశివ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఈ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి.ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలు కలిసి జన్మదిన కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేశారు.రాష్ట్ర అధ్యక్షుడికి పెద్దపల్లి బీసీల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నరేందర్ గౌడ్ నాయకత్వంలో బీసీ సంక్షేమ సంఘం చేపడుతున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో బీసీలకు మరింత న్యాయం జరిగేలా ఆయన చేస్తున్న కృషిని అభినందించారు.?మేకపోతుల నరేందర్ గౌడ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఆయన మరిన్ని విజయాలు సాధిస్తూ,బీసీల అభ్యున్నతికి మరింతగా పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు చేరళ్లపల్లి సురేష్ గౌడ్,?సిరవేణి స్వప్న,?కందుల అశోక్ పటేల్,?కొమ్ము కర్ణాకర్,?గుర్రాల వీరేషం,?తాడూరి శ్రీమాన్,?బొల్లం భూమేష్,?కందుకూరి సత్యనారాయణ ఇతరులు పాల్గొన్నారు

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**•ఎంఈవో సురేంద్ర కుమార్**



పెద్దపల్లి రూరల్ నవంబర్ 14 అక్షరం న్యూస్

విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పెద్దపల్లి మండల విద్యాధికారి సురేంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం మండలం లోని రాగినేడు జిల్లా పరిషత్ పాఠశాలలో పెద్దపల్లి కి చెందిన దుబ్బకుల ప్రభాకర్ విద్యార్థులకు తాగునీటి సౌకర్యార్థం రూ.50 వేలతో నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏం ఈ వో సురేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యం తో ఉండాలని, ఆహారం తో పాటు తాగునీరు కూడా ముఖ్యమన్నారు. ప్రభాకర్ మట్లాడుతూ విద్యార్థులకు తాగునీటి ఇబ్బంది ఉందని గ్రామ మాజీ సర్పంచ్ మల్కా రేవతి - కుమార స్వామి తెలుపడం తో అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అగయ్య, పురుషోత్తం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# భూ సర్వే కి రాజపూర్ గ్రామ ప్రజలు సహకరించాలి



రామగిరి (పెద్దపల్లి జిల్లా)నవంబర్ 14 అక్షరం న్యూస్ం

సింగరేణి విస్తరణలో భాగంగా భూ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలి అని అధికారులు కోరారు.రామగుండం ఏరియా 3 పరిధి లో ఓపెన్ కాస్టు -2 పొడగింపు కొరకు రామగిరి మండలం రాజాపూర్ గ్రామములో విస్తీర్ణం 458.32 ఏకరముల భూమి భూసేకరణ చేయడం లో బాగముగా శుక్రవారం రోజున రాజాపూర్ గ్రామములో ఎంజాయ్ సర్వే మొదలు చేసి నివాస గృహాలకు ప్రాజెక్ట్ నెంబర్లు మార్కింగ్ చేయడం జరిగింది. గ్రామములో మొదటగా ప్రజలతో గ్రామ సభ ఏర్పాటు చేసి మాట్లాడి అనంతరం ఎంజాయ్ సర్వే లో బాగముగా నివాస గృహాలకు ప్రాజెక్ట్ నెంబర్లు మార్కింగ్ చేసినారు. భూ సర్వే కి రాజపూర్ గ్రామ ప్రజలు సహకరించాలని సర్వే టీం లకు నివాస గృహాలకు, మరియు భూమికి సంబంధించిన డాక్యుమెంట్స్ ఇవ్వాలని అధికారులు తెలిపినారు.

ఇట్టి ఎంజాయ్ మెంట్ సర్వే లో సుదాటి కోటేశ్వర్ రావు (భూ సేకరణ డిప్యూటీకి తహసిల్దార్) సతీష్ రావు డిటి పోచం సర్వేయర్ రాధిక సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

# సమతా ఇంటిగ్రేటెడ్ ప్లేవె స్కూల్ లో చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్





మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 14/అక్షరం న్యూస్ :-మన చాచా నెహ్రూ జోహార్ లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా సమతా ప్లేవే స్కూల్ నందు చిల్డ్రన్ డే సెలబ్రేషన్లు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వివిధ వేషధారణలతో విద్యార్థులు అలంకరించుకోవడం మరియు వివిధ రకాల ఆటలలో విద్యార్థులు పాల్గొని చాచా నెహ్రూ ని స్మరించుకుంటూ ఆయన దేశానికి చేసిన సేవలను,చాచా నెహ్రూ పిల్లల పట్ల ఏ విధంగా మమేకమై విద్యార్థులకు దిశా సూచనలు చేస్తూ భవిష్యత్ తరాలకు దేశభక్తితో కూడిన మంచి పౌరులుగా ఉండాలనే ఆయన ఆశయలను గుర్తు తెచ్చుకున్నారు.స్కూల్ యాజమాన్యం మరియు టీచర్స్ పిల్లలను ఉద్దేశించి చాచా నెహ్రూ యొక్క గొప్పతనాన్ని ప్రతి ఒక్కరూ అనుభవించే బాల్యం దేవుడు ఇచ్చిన ఒక వరం లాంటిదని అభం శుభం తెలియని ఈ పసి మనసులలు పుష్పించే పూ తోట లాంటివని ఈ బాల్యం నుంచే ప్రతి పిల్లవాడు దేశభక్తితో కూడిన మంచి అలవాట్లను అలవర్చుకొని దేశం కోసం పోరాడే ఒక నెహ్రూ,గాంధీ లాంటి దేశభక్తులుగా తయారు కావాలని విద్యార్థులందరికీ తెలియపరిచారు అదే విధంగా ఆయన జన్మదిన సందర్భంగా జ్యోతి ప్రజ్వలన తో పాటు విద్యార్థులతో కేక్ కట్ చేయించారు. పిల్లలనృత్యాలు వివిధ కల్చరల్ ఆక్టివిటీస్ నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో కరస్పాండెంట్ బాణాల నాగరాజు ప్రిన్సిపాల్ పరిదల కర్ణాకర్ టీచర్స్ జ్యోతి, లలిత, ప్రజ్ఞ,పద్మ,సిమ్రాన్,పూర్ణిమ, లక్ష్మీ,మమతలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలి

**• డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్ వి సూర్యనారాయణ**



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 14 అక్షరం న్యూస్:

నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ అన్నారు.వారు శుక్రవారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రత తో సాధించడానికి తీసుకొంటున్న చర్యలను వివరించారు. అనంతరం డైరెక్టర్ ఆపరేషన్స్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి లాంగ్వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పురోగతి, 4వ ప్యానెల్ తయారీ పనుల పై చర్చించారు. వారు మట్లాడుతూ లాంగ్వాల్ సాల్వెజింగ్ పనులు త్వరగా పూర్తిచేసి, లాంగ్ వాల్ నుండి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్దన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురాం, సర్వే అధికారి హన్మండ్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ అంత కాంగ్రెస్ వన్ సైడ్

**• యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్**



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 14/అక్షరం న్యూస్ :-జూబ్లీహిల్స్ నియోజవర్గ ఉప ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో వల్లాల నవీన్ యాదవ్ గెలుపొందిన సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో పటాకులు కాల్చి, మిఠాయిలు పంచుకుని ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అల్లం గణేష్ యాదవ్ మాట్లాడుతూ :- జూబ్లీహిల్స్ ఫలితం ప్రజల తీర్పు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై ప్రజల నమ్మకానికి ఇది నిదర్శనం అని అల్లం గణేష్ తెలిపారు.జూబ్లీహిల్స్ ప్రజలు ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టారని రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ రఫీ ఖాన్,మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎండీ రషీద్ ఖాన్,మంచ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు చందు, ఎండీ అలీం,ముజ్జు షేక్,బోడా ముని,తోట సుధాకర్,భూక్యా అరుణ్, నియోజవర్గ కార్యదర్శి మహేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షుడు హరి కృష్ణ,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఎండి సమీర్,సన్నీ, బానోత్ అభిషేక్,కళాధర్, సేవల్,సముద్రాల మహేష్,కిరణ్,సిద్దు,చంటి, షోయబ్, అక్షిత్, వివేక్, లక్ష్మిన్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎవ్వరూ దళారులను నమ్మవద్దు

- **48 గంటల్లో రైతుల ఖాతాలోకి డబ్బులు**
- **రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**
- **అన్నదాతలను ఆదుకోవడమే ధ్యేయం**



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 14/అక్షరం న్యూస్ :-కేసముద్రం మండలంలోని పెనుగొండ గ్రామం, ధన్నసరి గ్రామాల్లో పిఎసిఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రోజున స్థానిక నాయకులతో మరియు అధికారులతో కలిసి ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రకియను పారదర్శకంగా నిర్వహించాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే డా మురళీ నాయక్ తెలియజేశారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించమని ప్రభుత్వం నిర్ణయించిన తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెనువెంటనే కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుండి 5వ సారి కొనుగోల్లు జరుపుతున్నామని, ఎప్పటిలాగే ఏ సెంటర్లో కూడా రైతులకు సమస్య రానీయమని చెప్పారు. ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోళ్లు పూర్తి చేస్తామన్నారు.రైతులు కూడా వడ్లను ఆరబెట్టి 17 శాతం లోపు తేమ ఉండేట్టు చూడాలని కోరారు.వడ్లను అమ్మిన 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని చెప్పారు. కేవలం కొనుగోలు కేంద్రాలలో వడ్లను అమ్మి ట్రక్ షీట్లు పొంది రైతులు ఇండ్లలో ఉండచ్చుని, రైస్ మిల్లులకు తిరగాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తమకు రైతులు నేరుగా సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మర్రి పిఎసిఎస్ రంగారావు,మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, ఆర్టీవో నెంబర్ రావుల మురళీ, మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్, ఎమ్మార్వో, వివేక్, ఎంపీడీవో క్రాంతి కుమారి, వ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాసరావు, వెంకన్న, డైరెక్టర్లు, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 14/అక్షరం న్యూస్:-

కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో పొట్టి శ్రీరాములు సెంటర్ నందు దన్నసరి పిఎసిఎస్ వారి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి భారతీయ జన ఔషది కేంద్రాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ ప్రారంభించారు.బ్రాండెడ్ ఔషధాలకు సమానంగా జనరిక్ ఔషధాలు పనిచేస్తాయన్నారు.తక్కువ ధరలో ప్రజలకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ప్రభుత్వ సంస్థల సహకారంతో ఈ కేంద్రాలు నడుస్తున్నాయని కనీస ఖర్చుతో మెరుగైన వైద్యం అందించేందుకు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మర్రి రంగారావు,మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, ఆర్టీవో నెంబర్ రావుల మురళీ, మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్, ఎమ్మార్వో, వివేక్, ఎంపీడీవో క్రాంతి కుమారి, వ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాసరావు, వెంకన్న, డైరెక్టర్లు, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ఫ్యాక్టర్ డబుల్ ఇంజన్ సర్కార్

- బీహార్ విజయం దేశమంతా కాషాయం శోభ



పెద్దపల్లి టౌన్ నవంబర్ 14 అక్షరం న్యూస్

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది దీనిని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దపల్లి పట్టణ మరియు మండల శాఖ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ మరియు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో భానసంచ పేల్చి స్వీట్లు పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది బిజెపి నాయకులు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉన్న ఫలితాల్లో మొత్తం 243 సీట్లకు గాను 200 కి పైగా సీట్లలో ఎన్డీయే కూటమి ముందంజలో ఉండగా మహా కూటమి 36 సీట్లకు పరిమితమైంది అన్నారు. కాంగ్రెస్ 60 సీట్లలలో పైగా పోటీ చేయగా కేవలం ఒక్క సీటులో మాత్రమే ముందంజలో ఉంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు మించి ఎన్డీఏ కూటమి ముందంజలో దూసుకుపోతున్నది. బీహార్ విజయంతో దేశమంతా కాషాయం శోభతో మెరుస్తుంది. బీహార్ విజయానికి కూడా అదే జోష్ కి నిదర్శనం. ఈ విజయంతో బీహార్ అసెంబ్లీ ఎన్నికల లో ఇండియా కూటమి చారిత్రాత్మక విజయం నమోదు చేయబోతుంది.

తేజస్వి యాదవ్ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ కూటమికి ఈ ఫలితాలు పెద్ద షాక్‌నిచ్చాయి. ఈ కూటమి 36 సీట్ల మార్కును కూడా దాటడానికి నానా తంటాలు పడుతోంది. పోల్ సర్వేలు మహాఘట్‌బంధన్‌కు గరిష్టంగా 118 సీట్ల వరకు రావొచ్చని ఎగ్జిట్ పోల్స్ ద్వారా అంచనా వేశాయి. కానీ ఘోర పరాజయం వైపు పయనిస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఈ గణాంకాల ప్రకారం ఇప్పుడు ఈ కూటమి 36 సీట్లకు పరిమితమైంది బీహార్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చరిష్మా ఈసారి బాగా పనిచేసింది. పహల్గామ్ టెర్రర్ ఎటాక్ జరిగిన కొన్ని రోజులకే బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోడీ బీహార్ గడ్డపై నుంచే ఉగ్రమూకలకు బలమైన సందేశం పంపించారు. భారతీయుల రక్తం కళ్ల చూసిన వాళ్లను విడిచిపెట్టబోమంటూ వార్నింగ్ ఇచ్చారు బీహార్ నుంచే ఉగ్రవాదులపై యుద్ధాన్ని ప్రకటించారు మోడీ. ఇది ఓటర్లలో పాజిటివ్ సెంటిమెంట్ ను రగిల్చింది. బీజేపీ అంటేనే అభివృద్ధి అనే నినాదాన్ని బీహార్ లో గల్లీగల్లీకి తీసుకెళ్లారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే అభివృద్ధిని ఎలా పరుగులు పెట్టిస్తామో చేసి చూపించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలతో బీహార్ లో మౌలిక సదుపాయాలు మెరుగుపడ్డాయి. విద్య, వైద్యం మెజార్టీ ప్రజలకు చేరువైంది. డబుల్ ఇంజిన్ సర్కార్ తో పాటు మోడీ గ్యారెంటీ అన్న హామీలు ఎన్డీయేపై ఓట్ల వర్షం కురిపించాయి ఉత్కంఠగా సాగిన హైవోల్టేజ్ బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి మరోసారి జయభేరి మోగించింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను నిజం చేస్తూ బీహార్ ఓటర్లు ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారు. కాంగ్రెస్, ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్ బంధన్ ను బీహార్ ప్రజలు తిరస్కరించారు. ఓవైపు వివాదాస్పద ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, మరోవైపు ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఫ్యాక్టర్, ఇంకోవైపు కుల రాజకీయాలు వీటన్నిటి నడుమ సాగిన పోరులో చివరకు ఎన్డీయే కూటమి విజయం సాధించింది అన్నారు. రాబోయే పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో కూడా ఈదే జోష్ తో సాధించి కాషాయ మయంతో ఆ రాష్ట్రం లో విజయం సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శిలారపు పర్వతాలు జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్ జిల్లా కార్యదర్శి శివంగరి సతీష్ నల్ల మనోహర్ రెడ్డి కావేటి రాజగోపాల్ రాజం మహంత కృష్ణ మోర మనోహర్ పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్ పురెల్ల రాజేశం పిట్ట వినయ్ మంతెన కృష్ణ గాదసి సతీష్ పోగుల రాజు రేవెల్లి సందీప్ కుక్క వంశీ అఖిల్ ఆనందరావు మణిదీప్ చందు రాకేష్ వంశీ నాని సాయి లక్కీ అఖిల్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎన్ టి పి సి టౌన్షిప్ అంగన్వాడి కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలు





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: ఎన్ టి పి సి, పి టీ ఎస్ లోని డి టైప్ అంగన్వాడీ కేంద్రంలో భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యులు జనగామ తిరుపతి పాల్గొన్నారు.పిల్లలు జాతీయ నాయకుల వేషధారణతో ఆకుట్టుకున్నారు. నేటి బాలలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదిగి మంచి విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. పిల్లలకు పిఠాయిలు పంచి, బహుమతులు ఇచ్చారు

ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సుజాత, ప్రేమరి పాఠశాల హెచ్ ఎమ్ స్రవంతి, ఉపాధ్యాయులు చంద్ర శేఖర్, శేఖర్, రంజిత మరియు సహాయకురాలు మంగ, రంజిత మరియు పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# సానుభూతి ఓడింది ప్రజాసేవ గెలిచింది

- జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు..
- నవీన్ యాదవ్ గెలుపుతో బి.ఆర్.ఎస్ పార్టీ ఖేల్ ఖతం..
- పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 14 అక్షరం న్యూస్‌బీ

ఈనెల 11వ తేదీన జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ. నవీన్ కుమార్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులతో, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకొని పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ..

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. ఎనుముల రేవంత్ రెడ్డి గారి వెన్నుదందులతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ 24,729 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించడం ఆనందదాయకం అని అన్నారు. ఈ నెల 11వ తేదీన జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి మరింత జోష్ పెరిగిందని ఈ దెబ్బతో బి.ఆర్.ఎస్ పార్టీ పని ఖేల్ ఖతం అని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సానుభూతి కి తావు లేకుండా ప్రజాసేవ గెలుపొందిందని స్పష్టం చేశారు. ఘన విజయం సాధించిన నవీన్ కుమార్ యాదవ్ కు గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలి

- ఎం సిపిఐ యు పార్టీ డిమాండ్



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 14/అక్షరం న్యూస్ :-కేసముద్రం మండలం మహమూద్ పట్నం,ళీ కోమటిపల్లి గ్రామాలకు చెందిన భూములు సాగు చేసుకుంటున్నా రైతుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచవెంకన్న మాట్లాడుతూ సంవత్సరాల తరబడి అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్న రైతులందరికీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం భూమి పట్టాలు ఇవ్వాలని,ళీ భూమి పట్టాల సాధన కొరకు రైతులు పోరాటాలకు సంసిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ళీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు,ళీ బ్యాంకు రుణాలు,ళీ భూమి పట్టాలతోనే ముడిపడి ఉందని ఆయన అన్నారు.ళీ రైతులందరూ సమిష్టిగా పోరాటాలకు కదిలి రావాలని ఆయన కోరారు.ళీ అనంతరం గుగులోతు రాజును కన్వీనర్ గా ఎన్నుకోవడం జరిగింది.ళీ ఈనాటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:ళీ గుగులోతు కేవ్లా,ళీ బొడ్డు వెంకన్న,ళీ గుగులోతు సతీష్,ళీ నారబోయిన రాజు,ళీ సునావత్ శ్రీకాంత్,ళీ సునావత్ వసుంధర్,ళీ గుగులోతు రవి,ళీ బానోతు వీరు,ళీ కందిపాటి విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సానుభూతి ఓడింది ప్రజాసేవ గెలిచింది

- జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు.
- నవీన్ యాదవ్ గెలుపుతో. బిఆర్ఎస్ పార్టీని నమ్మని ఓటర్లు
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు



పెద్దపల్లి టౌన్ నవంబర్ 14 అక్షరం న్యూస్

ఈనెల 11వ తేదీన జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం రోజున పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులతో, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకొని ఘనంగా సంబరాలు నిర్వహించారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వెన్నుదందులతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ 24,729 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించడం ఆనందదాయకం అని అన్నారు. ఈ నెల 11వ తేదీన జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి మరింత జోష్ పెరిగిందని ఈ దెబ్బతో బి.ఆర్.ఎస్ పార్టీ పని ఖేల్ ఖతం అని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సానుభూతి కి తావు లేకుండా ప్రజాసేవ గెలుపొందిందని స్పష్టం చేశారు. ఘన విజయం సాధించిన నవీన్ కుమార్ యాదవ్ కు ఎమ్మెల్యే విజయరమణరావు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బాలల దినోత్సవం, విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ




మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 14/అక్షరం న్యూస్ :-పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్నీ పురస్కరించుకొని జడ్పిహెచ్ఎస్ కేసముద్రం విలేజ్ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త నీలం దుర్గేష్ యాదవ్ పాల్గొని పాఠశాల విద్యార్థులందరికీ టై , బెల్ట్, టీ,షర్టు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త నీలం దుర్గేష్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో పట్టుదలతో చదువుకొని వృద్ధి లోకి రావాలని కోరినారు. ప్రధానోపాధ్యాయులు వి రాజశేఖర్ మాట్లాడుతూ పండిట్ జవహర్లాల్ నెహ్రూ విశిష్టతను పరిపాలన దక్షతను విద్యార్థులకు వివరించి చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ ప్రముఖ వ్యాపారవేత్త నీలం దుర్గేష్ యాదవ్, ఎస్ఎంసి చైర్మన్ ఎండి సలీమా పాఠశాల ఉపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య, లింగమూర్తి, నాగమణి, శ్రీనివాస్, రోజా రాణి, రమేష్, శిరీష, సుధాకర్, పద్మ, సుజాత, ఉమా శంకర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీరామ విద్యా నికేతన్ లో ఘనంగా బాలల దినోత్సవం

- ముఖ్యఅతిథిగా బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
గోదావరిఖని లోని శ్రీరామ విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు పాఠశాల ప్రాంగణంలో చిన్నారుల వినోద కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు,చిన్నారుల వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి హాజరై పిల్లలతో కలిసి పాల్గొన్నారు. చిన్నారుల అందమైన వేషధారణలను చూసి వారు ఆనందాన్ని వ్యక్తపరిచారు"పిల్లల సృజనాత్మకత, ఉత్సాహం, ప్రతిభ నిజంగా ప్రశంసనీయమైనవి అన్నారు..బాలల దినోత్సవం పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించే గొప్ప వేదిక" అని పేర్కొన్నారు..ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కేక్ కటింగ్ నిర్వహించి, పిల్లలందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు వెంకటేశ్వర్లు జ్యోతి లక్ష్మీనగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ ,జక్కన బాలు ,సిలారపు కళ్యాణ్ మరియు ఉపాధ్యాయులు రాణి,శైలజ,శ్వేత,ప్రశాంతి,సునీత,నస్రా,అరుణ మరియు తల్లిదండ్రులు, స్థానిక నాయకులు, విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని పిల్లలను అభినందించారు.

## బీహార్ ఎన్నికలలో బిజెపి పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సంబరాలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
బీహార్ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించిన సందర్భంగా స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శుక్రవారంమండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య మరియు ఊరగొండ అపర్ణ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి హాజరై విజయోత్సవ సంబరాల లో పాల్గొన్నారు..పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఎన్డీఏ విజయాన్ని ఆనందోత్సాహాలతో స్వాగతించారు...
విజయోత్సవంలో స్వీట్స్ పంపిణీ చేసి బాణసంచా కాల్చడంతో ప్రాంతం మొత్తం సందడి వాతావరణంతో మార్మోగింది ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ..
బీహార్ ఎన్నికలలో ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ గారి అభివృద్ధి పథకాలకు, మంచి పాలనకు, ప్రజాప్రయోజన కార్యక్రమాలకు ఆకర్షితులై స్పష్టమైన మద్దతు అందజేయడం జరిగింది అన్నారు మోదీ గారి 'సబ్కా సాథ్ సబ్కా వికాస్' సిద్ధాంతం దేశ ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది అని పేర్కొన్నారు"దేశాన్ని శక్తివంతమైన, అభివృద్ధి చెందిన భారత దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రధాని మోదీ గారు చేస్తున్న కృషికి బీహార్ ప్రజలు ఇచ్చిన స్పందన ఈ విజయం అన్నారు.ఈ ఫలితం దేశ వ్యాప్తంగా మరోసారి ఎన్డీఏ పట్ల నమ్మకాన్ని బలపరుస్తోంది." అని పేర్కొన్నారు..ఎన్డీఏ ప్రభుత్వ అభివృద్ధి సంకల్పాన్ని ప్రశంసిస్తూ, ఈ విజయం రానున్న ఎన్నికలలో కీలక ప్రభావాన్ని చూపుతుందని అభిప్రాయపడ్డారు
ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముస్కుల భాస్కర్ రెడ్డి, కోడూరు రమేష్, పిడుగు కృష్ణ ,గోగుల రవీందర్ రెడ్డి, మామిడి వీరేశం, జక్కుల పద్మ, అందే రాజకుమార్, మచ్చ విశ్వాస్, జక్కన బాలు, ఈదునూరి చిరంజీవి, సిలువేరు అంజి,పంగ రవి, ఏరుకొండ తిరుపతి, పిట్టల కొమురయ్య, బియ్యాల మహేందర్, మాదరబోయిన రాకేష్,దండు పవన్ సాయి, రామగిరి నరేష్, బూడిద హర్ష, జక్కుల ప్రవీణ్, హనుమాన్ల వెంకటేష్, బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సవ సంబరాలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)నవంబరు 14:
జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించడంతో మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డుపై కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం బాణాసంచా కాల్చడంతో పాటు స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, తాటికొండ వెంకటేష్ యాదవ్, గాదె మహేందర్ రెడ్డి, తోటకూరి రమేష్, బంద కుమారస్వామి, పేర్ని రవి, మహ్మద్ ఇబ్రహీం, కొలిపాక మల్లేష్, అరూరి శ్రీనివాస్, కడారి రవి, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మునీర్, సత్తయ్య, చీమల కుమార్, ఐలమల్లు, కిషన్ సోమాజీ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోతలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు..

- కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి..
- రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం..
- కాంగ్రెస్ అంటేనే రైతు పార్టీ..
- పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి రూరల్ నవంబర్ 14 అక్షరం న్యూస్‌బీ
పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల, పెద్దబొంకూరు, కొత్తపల్లి, భోజన్నపేట మరియు భీకురాయి గ్రామాల్లో సింగిల్ విండో మరియు ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు.
ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ..
కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు అనేది కాంగ్రెస్ సర్కార్ తోనే సాధ్యం అని అన్నారు. రైతన్నలు ఎవ్వరు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే విక్రయించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన 48 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బు జమ అవుతుందని అన్నారు. రైతు సరైన, అవసరమైన పత్రాలను కొనుగోలు కేంద్రాల వారికి సకాలంలో అందజేయాలని విజ్ఞప్తి చేశారు. బి.ఆర్.ఎస్ హయంలో కటింగ్ ల పేరిట రైతన్నల నడ్డి విరిచారని విమర్శించారు. కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోని వచ్చాక తాను శాసనసభ్యుడుగా ఎన్నికైనప్పటి నుండి ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా, ఎలాంటి కోతలు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని వ్యక్తపరిచారు. కాంగ్రెస్ హయంలో రైతులందరూ సంతోషంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు.
ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వభారతిలో వైభవంగా బాలోత్సవాలు

- విద్యార్థులు చిన్ననాటి నుండే క్రమశిక్షణ గా ఉండాలి
- ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలి
- రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఎన్టీపీసీ లోని విశ్వభారతి, రామగుండం లోని నవోదయ, సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లలో గత 4 రోజులుగా విశ్వ భారతి బాలోత్సవ్-2025 కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.
భారత మొదటి ప్రధాని మరియు పిల్లల నేస్తం అయినటువంటి జవహర్లాల్ నెహ్రూ జన్మదిన%-%పురస్కరించుకొని బాలోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈసారి వినూత్నంగా విశ్వ భారతి బాలోత్సవ్-2025 ఇంటర్ స్కూల్ కాంపిటీషన్ అనే టైటిల్ తో బాలోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు
ఈ కార్యక్రమంలో దాదాపుగా 30 అంశాలను సెలెక్ట్ చేసుకొని అందులో జూనియర్ %ఽ% సీనియర్ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా మొదటగా 11వ తారీకు మంగళవారం రోజున రామగుండం నవోదయ హైస్కూల్లో ఘనంగా ఓపెనింగ్ సెర్మని తో ప్రారంభం చేశారు నిన్న, మొన్న జోసెఫ్ హైస్కూల్లో నిర్వహించారు అన్ని క్యాంపస్ ల లోని విజేతలకు మళ్ళీ శుక్రవారం విశ్వభారతి లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ప్రవీణ్ కుమార్ గారు మాట్లాడుతూ పిల్లలు చదువులోనే కాకుండా అన్ని రంగాలలో గుర్తించాలంటే ఇలాంటి కార్యక్రమాలు పిల్లలకు చాలా అవసరమని ఈ రకమైన ఆలోచన రావడం చాలా అభినందనీయమని విశ్వభారతి విద్యాసంస్థల యాజమాన్యాన్ని పొగిడారు మరియు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు కూడా భవిష్యత్తులో విద్యారంగంతో పాటు ఉద్యోగరంగంతో పాటు క్రీడారంగంలో, సాంస్కృతిక రంగంలో కూడా రాష్ట్రస్థాయిలో, దేశస్థాయిలో ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమం లో విశ్వ భారతి విద్యాసంస్థల చైర్మన్ చైర్మన్ బండారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ పిల్లలను విద్యతో పాటుగా అన్ని అన్ని రంగాలలో ముందుండాలని ఈ ఆలోచన రావడంతోనే ఒక ప్రణాళిక బద్ధంగా చదువుతో సంబంధం లేని అన్ని రకాల ఈవెంట్లను సెలెక్ట్ చేసి ఒక ప్రణాళిక ప్రకారం ఈ 4 రోజులు ఈ విశ్వ భారతి బాలోత్సవ్-2025 కార్యక్రమాన్ని నిర్వహించామని దీనికి సహకరించిన తల్లిదండ్రులకు, ప్రాక్టీస్ చేపించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు అతి తక్కువ సమయంలో శిక్షణ పొంది మంచిగా ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు
ఈ సంవత్సరం విశ్వ భారతి బాలోత్సవ్-2025 అనే పేరుతో స్టార్ట్ అయిన ఈ కార్యక్రమాన్ని రాబోయే ప్రతి సంవత్సరం కూడా నిర్వహిస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ బండారపు తిరుపతి గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ జోసఫ్ క్యాంపస్ హెడ్మాస్టర్ నోయల్ జోసెఫ్, ఇన్చార్జెస్ మధుకర్, శ్రీనివాస్, జగన్ సార్ లు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా నేషనల్ యూత్ ప్రాజెక్టు కో-కన్వీనర్ కే.యాదవరాజు పబ్లిక్ న్యూస్ ప్రతినిధి గంగారపు వెంకటేష్, సుజాత, అనూష రాజశ్రీ పాల్గొన్నారు.

## బస్టాండ్ పరిసరాల ప్రాంతం శుభ్రమయం



మద్నూర్ / నవంబర్ 14 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )
మద్నూర్ మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ పరిసర ప్రాంతం ముళ్ళ కంపలు, అపరిశుభ్రంగా ఏర్పడటం తో ప్రయాణికులు అనేక ఇబ్బందులు కలిగినయి. ఆర్టీసీ సంస్థ వారు సంబంధిత కాంట్రాక్టర్ అశోక్ పటేల్ బస్టాండ్ ప్రాంతాన్ని పర్యవేక్షించడం జరిగింది. ఆర్టీసీ సంస్థ యాజమాన్యం ఆదేశాలు అనుసరంగా కాంట్రాక్టర్ బస్టాండ్ పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి ముళ్ళ కంపలను పూర్తిగా తొలగించడం జరిగింది. బస్టాండ్ చుట్టూ ముట్టు మొరం వేసి బస్టాండ్ పరిశుభ్రంగా ఏర్పడే విధంగా తీర్చిదిద్దారు. బస్టాండ్ పరిసర ప్రాంతాన్ని పరిశుభ్రంగా చేయడం తో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పుడు ప్రయాణికులు నేరుగా బస్టాండ్ వెళ్లి బస్సులో కూర్చుండి ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు చేయడం జరుగుతుంది.

## 19న హైదరాబాద్ లో జరిగే చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతిని విజయవంతం చేయండి



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
నవంబర్ 19న హైదరాబాద్‌లో జరుగనున్న భారత విప్లవోద్యమ ప్రముఖ సిద్ధాంతకర్త అమరుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు చిలుక శంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారంఎన్టీపీసీ ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో "వాల్ పోస్టర్ ఆవిష్కరణ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిలుక శంకర్ మాట్లాడుతూకామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి భారత నూతన ప్రజాస్వామిక విప్లవానికి మార్గదర్శకుడిగా, ప్రతిఘటన పోరాట రూప శిల్పిగా, గాఢమైన సిద్ధాంత పాండిత్యం కలిగిన మహా నేతగా దేశవ్యాప్తంగా ఖ్యాతి గడించిన వ్యక్తి అని పేర్కొన్నారు.విప్లవోద్యమం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు కార్యకర్తలు ఆయన సిద్ధాంతం, ధైర్యసాహసాలు, పట్టుదలతో కూడిన ఆచరణను అనుసరించాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను ఈ నెల 19న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేంద్ర కమిటీ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనసంఘాలు, కార్మికులు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు విస్తృతంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.
కార్యక్రమంలో చిలుక శంకర్, బి. బుచ్చన్న, ఆర్. రాయమల్లు, డి. రవీందర్, డి. రాజేశం, జి. కుమార్, ఎ. రవి, గుండు రాజయ్య, చందు, పి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ గెలుపు పట్ల కాంగ్రెస్ నేత జమాల్ షరీఫ్ ఆధ్వర్యంలో సంబరాలు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్ 14:

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో విజయం సాధించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, మైనారిటీ వ్యవహారాలు, అసెంబ్లీ నియోజకవర్గ జూబ్లీహిల్స్ పరిశీలకుడు మొహమ్మద్ జమాల్ షరీఫ్ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని ముస్లింలు బాణసంచా కాల్చిన ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఇన్‌చార్జ్ మహ్మద్ జమాల్ షరీఫ్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జూబ్లీహిల్స్ బోరబండ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఇచ్చిన బాధ్యతను జూబ్లీహిల్స్ ముస్లిం మైనారిటీ ఓటర్లతో కలిసి నవీన్ యాదవ్ గెలుపుకు ఎంతగానో కృషి చేయడం జరిగిందని తెలిపారు, కాంగ్రెస్ పార్టీకి పెద్ద సంఖ్యలో ఓట్లు వేసి నవీన్ యాదవ్ కు జూబ్లీహిల్స్ ఓటర్లను కృతజ్ఞతలు తెలిపారు, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసిన వాగ్దానాలను తెల్ల రేషన్ కార్డు, మహిళలకు ఉచిత ప్రయాణం, పేదలకు 200 యూనిట్ల ఉచితంగా ఇచ్చినందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఓటు వేసి గెలిపించారు

జూబ్లీహిల్స్ ఓటర్లు ఎన్నికలపై భారీ ప్రభావాన్ని చూపారు, నవీన్ యాదవ్ బీసీ నాయకుడు విద్యావంతుడు యువకుడు ఉన్నందున జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలిపించారన్నారు ఈ కార్యక్రమంలో అలీముద్దీన్, కమాలుద్దీన్, ముజ్జు , పాషా, సలీమ్ సలేఇం, అబ్దుల్ మనన్ రజీ, ఇస్మాయిల్ , మరియు మహమ్మద్ రఫీ మతీన్ న్యాయవాది, వెంకటేష్, యాదగిరి, మహమ్మద్ మహబూబ్, జహా నగర్ తదితరులు పాల్గొన్నారు

## ఇల్లందకుంట ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



కరీంనగర్/ఇల్లందకుంట/నవంబర్ 14/అక్షరం న్యూస్:

ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా అనుకరించి పాఠ్యాంశాలను

బోధించారు. విద్యార్థులందరూ చాలా చురుకుగా 35 మంది పాల్గొని తరగతులను బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మాకు ఇది చాలా సంతోషకరమైనటువంటి రోజుగా భావిస్తూ చక్కగా పాఠ్యాంశాలను బోధించామని విద్యార్థులను క్రమశిక్షణగా ఉంచుతూ పాఠ్యాంశాలను బోధించడం కష్టతరమైనటువంటి పని. మా ఉపాధ్యాయులు ప్రతిరోజు పాఠ్యాంశాలని సన్నద్ధమవుతూ విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచుతూ పాఠ్యాంశాలను బోధించడం చాలా కష్టతరమైనటువంటి విషయంగా మాకు తెలిసిందని అన్నారు. బాలల దినోత్సవ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలుగా వ్యవహరించిన చింతల లక్ష్మీ ప్రసన్న, పదవ తరగతి, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అధికారం దక్కించుకోవడాన్ని హర్షిస్తూ ఇల్లందకుంట లో గెలుపు సంబరాలు

●టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసిన బిజెపి నేతలు



కరీంనగర్/ఇల్లందకుంట/నవంబర్ 14/అక్షరం న్యూస్:

బీహార్ ఎన్నికలలో బిజెపి కూటమి విజయదుంబిక మోగించిన సందర్భంగా ఇల్లందకుంట మండలం గరుడ చౌరస్తా లో బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన బీహార్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం రోజున వెలుపడ్డాయి. ఈ ఎన్నికలలో 243 స్థానాలకు గాను నరేంద్ర మోడీ నాయకత్వం లో ఎన్ డి ఏ కూటమి 206 స్థానాలను బీహార్ ప్రజలు నరేంద్ర మోడీ కి గిఫ్ట్ ఇచ్చారని అన్నారు. ఇలాగే రాబోయే రోజుల్లో తెలంగాణా లో జరిగే స్థానిక ఎన్నికల్లో కూడా బీజేపీ ప్రజలు పట్టం కడతారని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబెర్ గుత్తికొండ రాంబాబు, ప్రభాకర్ జీ, బొమ్మాడి శ్రీధర్ రెడ్డి,మట్ట పవన్ రెడ్డి, మురహరి గోపాల్,జోడు సంపత్, గురుకుంట్ల సంజీవ్, వడ్లకొండ జలపతి, శ్రీరాముల రమేష్,ఇంగ్లే రమేష్,చదువు సాయిరెడ్డి, గుర్రాల సధాకర్ రెడ్డి,సప్పి పోచమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## సాయి పటేల్ పుట్టిన వేడుకలు ఘనంగా నిర్వహణ



మద్నూర్ /నవంబర్ 14 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ యువ నాయకుడు సాయి పటేల్ పుట్టిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. నియోజక వర్గం లో సాయి పటేల్ శ్రేయభిలాషులు, బందు మిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి పుట్టిన వేడుకలు నిర్వహించడం జరిగింది. సాయి పటేల్ కు నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫోన్లు, వాట్సాఫ్, ట్విటర్, సోషల్ మీడియా ద్వారా పుట్టిన వేడుకల శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. మద్నూర్ మార్కెట్ కమిటీ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేట్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. కొందరు సామజిక సేవా దృక్పతం తో పేషంట్లకు పండ్లు, ఫలాలు, బ్రేడ్లు లాంటి వస్తువులు పేషంట్లకు అందించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ యొక్క సేవాలను నియోజక వర్గం ప్రజలకు సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. మద్నూర్ కేంద్రానికి ఇంటి గ్రేడ్ గురుకుల విద్యాలయం మంజూరు కావడానికి సాయి పటేల్ సేవాలను కొనియాడారు.

## ఘనంగా వివిధ పాఠశాలలో బాలల దినోత్సవం



ఓదెల నవంబర్ 14(తెలంగాణ పత్రిక)

ఓదెల మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో అదేవిధంగా వివిధ గ్రామాల మండల పరిషత్ పాఠశాల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులచే పాటలు గేయాలు పద్యాలు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు అనంతరం పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులు మంచి ప్రవర్తనలతో మంచి మార్కులు సాధించి భావితరాలకు భావి పౌరులుగా ఎదగాలని అన్నారు ప్రతి ఒక్కరు శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగి కన్న తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం నింపే విధంగా ఉండాలని అన్నారు మీరు మీ తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని మీరు కష్టపడి చదివిన చదువుతో తల్లిదండ్రులకు ఎంతో విలువనిస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాఠశాల అధ్యాపకులు మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బీహార్ లో బిజెపి గెలవడంతో సంబరాలు చేసుకున్న నాయకులు



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 14

(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని కొలనూరు మరియు ఓదెల గ్రామంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి ఆదేశాలతో బీహార్ లో బిజెపి ఘనవిజయం సాధించడంతో టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా టపాసులు పేల్చి స్వీట్లు తినిపించుకొని బీహార్ ప్రజలకు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ అభివృద్ధి పథకాలకు మంచి పాలనకు ప్రజాప్రయోజనాల కార్యక్రమాలకు ఆకర్షితులై స్పష్టమైన మద్దతు బీహార్ ప్రజలు అందజేశారని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓదెల మండల సీనియర్ నాయకులు తాజ్, పుల్ల సదయ్య, కొంగర అనిల్, గోపు మల్లారెడ్డి, కొల్లూరు కుమార్, ఎర్రవెల్లి అనిల్ రావు, కారెంగుల నవీన్, కొల్లూరి మధునయ్య, చర్లపల్లి రాజు, జంగం భాస్కర్, జంగం రాజు,దాత రాకేష్, పర్ష కృష్ణ, పర్ష శ్రీనివాస్, భూషణవేణి సత్యనారాయణ, గొడుగు బిక్షపతి, కారంగుల సదయ్య ,కృదసి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఖిలాషాపులో హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)నవంబరు 14:

భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు పురస్కరించుకొని ప్రతిసంవత్సరం ఈ నెల 14న నిర్వహించే బాలల దినోత్సవం మండలంలోని ఖిలాషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు దేశాభివృద్ధిలో బాలల పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాసం పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం విద్యారు లకు స్వీట్లు, అరటి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ భారతి రవీందర్, ఉపాద్యాయ లు శ్రీనివాసులు, పంచాక్షరీ, నర్సయ్య, ప్రవీణ్ కుమార్, రాణి, సోమన్న, ప్రసన్న, స్టాప్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సరాబు శ్రీ నివాస్, శాగ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 72వ సహకార వారోత్సవాల సందర్భంగా జెండా ఆవిష్కరించిన చైర్మన్



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 14(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోనిపోత్కపల్లి సహకార సంఘంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో సహకార జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా సుమన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో సహకార సంఘాన్ని అభివృద్ధి పరిచి రైతులకు కుల వృత్తుల సభ్యులకు అండగా ఉండి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి సహకార సంఘాలు సహకారాన్ని అందిస్తాయన్ని మరియు వడ్ల కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేసి 48 గంటల్లోనే రైతుల అకౌంట్లో ధాన్యానికి సంబంధించిన డబ్బులు జమ చేస్తున్నామని మరియు రైతులకు కావాల్సిన ఏరువులను కూడా సకాలంలో అందిస్తూ రైతుల అభ్యున్నతికి పాటుపడుతున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తాళ్లపల్లి సదయ్య డైరెక్టర్లు బొంగోని శ్రీనివాస్ కొట్టి దేవేందర్ కాంతాల సమ్మిరెడ్డి గుగులోతు పర్శ నాయక్ సీఈఓ అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి రజనీకాంత్ బండారు శ్రీనివాస్ మరియు ప్రాక్స్ సిబ్బంది పాల్గొన్నారు

## బాలల దినోత్సవం వేడుకల్లో న్యాయమూర్తి గణేష్




ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 14(అక్షరం న్యూస్)

ఓదెల కస్తూరిబా పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సివిల్ జడ్జి అండ్ మెస్టేట్ దుర్గం గణేష్ సుల్తానాబాద్ మరియు ఓదెల హాజరయ్యారు ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పిల్లలందరికీ బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం నేటి బాలలే రేపటి పౌరులని జెండర్ ఇక్వీటి మన నుండి మొదలైతేనే భావితరాలకు అందించగలుగుతామని సూచించారు అనంతరం పిల్లలకు ఈ కార్యక్రమంలో విద్యార్థినిలను ఉద్దేశించి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు చదువు చట్టం పట్ల అవగాహన ఏర్పాటు చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు విద్యార్థినిలకు బిస్కెట్లు పెన్నులు అందజేశారు ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ మెంబర్స్ మరియు ఎంఈఓ వై రమేష్, పాఠశాల ప్రత్యేక అధికారిని కె జ్యోతి ఉపాధ్యాయ బృందం సిబ్బంది విద్యార్థినిలు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో బాలల దినోత్సవం నిర్వహణ

మద్నూర్ /నవంబర్ 14 (అక్షరం న్యూస్ - కామారెడ్డి

మద్నూర్ మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో నవంబర్ 14 రోజు సందర్భంగా బాలల దినోత్సవం నిర్వహించడం జరిగిందని అంగన్వాడీ ఉపాధ్యాయురాలు తెలిపారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన చిన్న పిల్లలు వారి యొక్క తల్లిదండ్రుల సమక్షంలో సిడీపీఓ అధికారిణి ఆధ్వర్యంలో పిల్లలు బాలల దినోత్సవం లో పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రం అంగరంగ వైభవంగా పిల్లలకు అక్కర్శించే విధంగా ముస్తాబు చేయడం జరిగింది. చిన్న పిల్లలకు బెలూన్ లు అందజేశారు. ప్రతి ఒక్కరికి



చాకోలెట్లు అందజేశారు. నవంబర్ 14 భారత దేశ తొలి ప్రధాన మంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రు పుట్టిన సందర్భంగా చిన్న పిల్లలకు బాలల దినోత్సవం అనే కార్యక్రమం ఏర్పార్చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీడీపీఓ, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు చంప బాయి, కళావతి, ఆయమ్మలు, పిల్లల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిసిఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి

- కిసాన్ కపాస్ యాప్ రిజిస్ట్రేషన్ ఉపసంహరించుకోవాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డిలి



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 14/అక్షరం న్యూస్: వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పత్తి కొనుగోలు చేయాలని, సిసిఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోళ్ల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యవసాయ సీజన్లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల మూలంగా పత్తి పంట పొలాల్లో వర్షం నీరు నిల్వ ఉండి మొక్కలు వేర్లు చచ్చు పడి, ఆకులు రాలి, కాయలు నల్లబారి పంట దిగుబడి మూడవ వంతుకి పడిపోయిందన్నారు. అరకొరగా రైతు చేతికి వచ్చిన పత్తి కూడా సిసిఐ కఠిన నిబంధనలు పెట్టి కొనుగోలు చేయడం లేదని అన్నారు. జమ్మికుంటలో నాలుగు సిసిఐ జిన్నింగ్ మిల్లులవద్ద కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసి ఇరవై రోజుల దాటినా 300 క్వింటాళ్ల లోపు మాత్రమే కొనుగోలు చేశారన్నారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో ప్రతి రోజు 8 నుంచి పన్నెండు వేల క్వింటాళ్ల పత్తి ప్రైవేటు ట్రెడర్స్ కొనుగోలు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ తీసుకువచ్చి, కఠిన నిబంధనలు విధించి పత్తి రైతులను గోస పెడుతున్నారని అన్నారు.కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ లో అనేక టెక్నికల్ సమస్యలు తలెత్తి అగచాట్లు పడుతున్నారన్నారు. కిసాన్ కపాస్ యాప్ రిజిస్ట్రేషన్ ఉపసంహరించుకోవాలనీ డిమాండ్ చేశారు. తేమశాతం నిబంధనలు , ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎకరాకు ఏడు క్వింటాళ్ల కొనుగోలు నిబంధన తొలగించి గతంలో లాగా 12 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.నాణ్యత ప్రమాణాలు సడలించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలకు రూ 8110 పత్తి రైతులకు అందించాలని కోరారు.వ్యవసాయ మార్కెట్ల ఆవరణం లో సిసిఐ పత్తి కొనుగోలు చేయడం ద్వారా రైతులకు ప్రభుత్వ , ప్రైవేటు ట్రెండింగ్ ఒకే చోట అందుబాటులో ఉంటుంది అని అన్నారు, జిన్నింగ్ మిల్లులో సిసిఐ పత్తి కొనుగోలు ఉండటం వల్ల అక్కడ కొనుగోలు చేయని పత్తి తిరిగి వ్యవసాయ మార్కెట్ కి తీసుకొని వెళ్ళి విక్రయం చేయాలంటే ఆర్థిక నష్టం తోపాటు అనేక వ్యయప్రయాసలకి గురివుతున్నారన్నారు.

కరీంనగర్ జిల్లాకు ఆనుకొని ఉన్న పరిసర గ్రామ ప్రాంతాల రైతులకు మిల్లులు అందుబాటులో లేకపోవడంతో జిల్లాలోని సీసీఐ మిల్లులకు తీసుకొస్తే వేరే జిల్లాకు సంబంధించిన పత్తిని ఇక్కడ కొనుగోలు చేయకపోవడంతో తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకొని నష్టపోతున్నారని ఈ నిబంధనలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అవకతవకులు జరగకుండా నిరంతరం జిల్లా యంత్రాంగం నిఘా ఉంచాలన్నారు. మిల్లులో ట్రేడర్స్ పత్తిని దిగుమతి చేస్తే క్వింటాల్కు 25 రూపాయలు హమాలి చార్జీ రైతు దగ్గర వసూలు చేయడం శోచనీయమన్నారు.వివిధ మార్కెట్ల ధరలను రైతులు ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు మార్కెట్లో డిస్ప్లే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న పండించిన రైతులను ప్రైవేట్ ట్రేడర్స్ దోచుకు తింటున్నారన్నారు.ప్రతి బండికి 30 నుండి 50 కిలోలు తారం కట్ చేస్తున్నారని, వెంటనే ఆపే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న , మార్కెట్ సెక్రటరీ రాజా, కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారుత్తి రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఇద్దరు బిజెపి మంత్రులు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి పత్తి రైతులపై పెట్టిన ఆంక్షలు, సడలించే విధంగా ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పత్తి రైతులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందన్నారు. పత్తి రైతుల సమస్యలు పరిష్కారం కోసం ఐక్య ఉద్యమ పోరాటాలే మార్గం అన్నారు. రైతాంగానికి అండగా ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి శీలం అశోక్, జిల్లా కమిటీ కొప్పుల శంకర్, మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ యాదవ్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, దండిగారి సతీష్, వీణవంక మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్, రైతు సంఘం నాయకులు, బాసిర సంపత్ రావు, కాగిత లింగారెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు, సిరికొండ పోచయ్య, కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటర్‌కు వ్యతిరేకంగా పోరాడుదాం..

- పిడి ఎస్ యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్




కరీంనగర్ / జమ్మికుంట నవంబర్ 14/అక్షరం న్యూస్:జమ్మికుంట పట్టణంలోని స్థానిక స్రవంతి జూనియర్ కళాశాలలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడి ఎస్ యు) మండల మహాసభ నిర్వహించారు.ఈ మహాసభ కి పిడిఎస్ యు జిల్లా నాయకులు అంగడి దేవేందర్ అధ్యక్షత వహించగా పిడి ఎస్ యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ హాజరై మాట్లాడుతూ ....కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్లో జ్యోతిష్య శాస్త్రాలను చూపిస్తూ కేంద్ర ప్రభుత్వం విష సంస్కృతిని ముందుకు తీసుకొస్తా ఉందని,దీనికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమాలు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యారంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి పాఠశాలలను,కళాశాలలను అభివృద్ధి చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థులు పాఠశాలల్లో, కళాశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలు హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జమ్మికుంట మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.జమ్మికుంట మండల అధ్యక్షుడిగా అంగడి దేవేందర్, ఉపాధ్యక్షునిగా బూతుకూరి చందు,ప్రధానకార్యదర్శి మేడిదొడ్డి అజయ్,సహాయ కార్యదర్శిగా కుర్ర అజయ్,కోశాధికారిగా పల్లెవేణి ప్రవీణ్,కార్యవర్గ సభ్యులుగా సుంకరి హర్షవర్ధన్,కొడిల్ల రోనిత్, తాల్లపెల్లి అఖిల్,జీవన్,రాము,వివేక్ లను ఎన్నుకున్నట్లు రాణా ప్రతాప్‌లి తెలిపారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు పొడిశెట్టి అశోక్,ఎండీ అస్లాం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి రిలీజ్ కోటాలో అఖండ-2 ?

టాలీవుడ్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీక్వెల్‌లలో 'అఖండ 2' ఒకటి. నందమూరి బాలకృష్ణ – బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. 'అఖండ' బ్లాక్‌బస్టర్ విజయానంతరం వస్తున్న సీక్వెల్ కావడంతో అభిమానుల్లో ఉత్కంఠ పీక్స్‌కి చేరింది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రంలో సంయుక్త మీనన్, ప్రగ్యా జైస్వాల్ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన అఖండ 2 ఫస్ట్ గ్లిమ్ప్స్ సోషల్ మీడియాలో దుమ్మురేపింది. బాలయ్య పవర్‌ఫుల్ లుక్, బోయపాటి స్టైల్ మాస్ ఎలివేషన్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకు న్నాయి. సినిమా షూటింగ్, డబ్బింగ్ పూర్తయ్యాయి. అయితే, విజువల్ ఎఫెక్ట్స్ పనులు ఇంకా వేగంగా సాగుతున్నాయి. మేకర్స్ ముందుగా ప్రకటించిన డిసెంబర్ 5 రిలీజ్ ఇప్పటికి అనుమానాస్పదంగా మారింది. రిలీజ్‌కి ఇంకా 20 రోజులు మాత్రమే ఉన్నప్పటికీ, ప్రమోషన్స్‌లో అంత వేగం కనిపించక పోవడంతో మూవీ విడుదలపై అనుమానాలు మొదలయ్యాయి. అంతేకాక ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, మేకర్స్ ఇప్పుడు సంక్రాంతి రిలీజ్ పై దృష్టి పెట్టారని వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది జనవరి 9న విడుదల కావాల్సిన రాజాసాబ్ సినిమా పనులు పూర్తి కావడం లేదని , దీంతో ఆ స్లాట్ ఖాళీ కావచ్చని టాక్ వినిపిస్తున్న నేపథ్యంలో ఆ తేదీకి అఖండ 2ను రిలీజ్ చేసేందుకు టీమ్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే, ఈసారి సంక్రాంతికి బాలయ్య ,చిరంజీవి బాక్సాఫీస్ క్లాష్ జరిగే అవకాశం ఉంది. చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు చిత్రం'తో రానుండగా, బాలయ్య 'అఖండ 2'తో దుమ్మురేపేందుకు రెడీ అవుతున్నారు. ఇప్పటికే అభిమానులు సోషల్ మీడియాలో 'అఖండ 2 ఎప్పుడు రిలీజవుతుంది?', 'సంక్రాంతికేనా?' అని ప్రశ్నలు కురిపిస్తున్నారు. మేకర్స్ త్వరలోనే రిలీజ్‌పై స్పష్టమైన ప్రకటన ఇవ్వనున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో అఖండ 2 రిలీజ్ డేట్ చర్చ హాట్ టాపిక్‌గా మారింది.

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపును ఆపలేని విషప్రచారం

- జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర మైనారిటీ నాయకులు : నయీమ్ ఖురేషి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 14/అక్షరం/ న్యూస్: జూబ్లీహిల్స్ ప్రజలు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఘన విజయం చేకూర్చారని ఉప ఎన్నికల్లో ప్రతిపక్షం దుష్ప్రచారాన్ని నమ్మలేదని రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ అఖండ మెజారిటీతో విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ నాయకత్వం,ఆయన చేపట్టిన సంక్షేమ పట్ల ప్రజలు నమ్మకం చూపరన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపుతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ఉన్న నమ్మకం స్పష్టంగా కనపడుతుందని అన్నారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా చేసిన విష ప్రచారం ఏవి కూడ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపును ఆపలేదన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ గెలుపు ముఖ్యమన్న విషయాన్ని అర్థం చేసుకున్నారన్నారని గుర్తు చేశారు. అన్ని రౌండ్స్ లో నవీన్ యాదవ్ ఆధిక్యం చూపడం సీఎం రేవంత్ రెడ్డి పాలనపై ఉన్న నమ్మకాన్ని చూపించిందన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్, మిత్ర పక్షాలు సత్తా చాటుతాయన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి విజయోత్సవ సంబరాలు



పెద్దపల్లి జిల్లా, నవంబర్ 14 అక్షరం న్యూస్: బీహార్ రాష్ట్ర ఎన్నికల్లో బిజెపి కూటమి అత్యధిక మెజార్టీ సాధించడంతో ఆ పార్టీ నేతలు శ్రీరాంపూర్ మండల కేంద్రంలో బిజేపీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా చిలువేరు సంపత్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి పార్టీ అన్ని రాష్ట్రాల అభివృద్ధి కోసం పనిచేస్తుందని గ్రామ పంచాయతీల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి సాధ్యమని, దేశ రక్షణ విషయంలో బిజెపి ఆపరేషన్ సింధూర్ పేరుతో మత విద్వేషాలను రెచ్చగొట్టే శత్రు సైనికులను మట్టు పెట్టింది అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గరిడే కిషన్ ఉపాధ్యక్షులు పిల్లలమర్రి రాములు జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఉప్పులకుమార్ పురెల్లదిలీప్ కారుపాకలశంకర్ దాసరికృష్ణ చొప్పరిసది దుస్సాసాయి శేనవేనకుమార్ రాజేందర్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## షారూఖ్ ఖాన్‌ను డైరెక్ట్ చేయనున్న బుచ్చిబాబు

'ఉప్పెన' సినిమాతో మంచి హిట్ అందుకున్న యువ దర్శకుడు బుచ్చిబాబు సానా ఇప్పుడు పెద్దితో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న 'పెద్ది' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీకి సంబంధించి విడుదలైన వీడియోలు సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. మూవీ హిట్ అనే అభిప్రాయానికి వచ్చేశారు ఫ్యాన్స్.ఇక 'పెద్ది' తరువాత బుచ్చిబాబు తన కెరీర్‌లో మరో భారీ ప్రాజెక్ట్ సిద్ధమవు తున్నట్టు సమాచారం. గత కొంతకాలంగా మైత్రి మూవీ మేకర్స్ తెలుగు మాత్రమే కాకుండా తమిళం, హిందీ భాషల్లోనూ సినిమాలు నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే తమిళంలో గుడ్ బ్యాడ్ అగ్లీ, హిందీలో జాట్ సినిమాలు నిర్మించిన ఈ బ్యానర్, ఇప్పుడు బాలీవుడ్ లో సూపర్ క్రేజీ ప్రాజెక్ట్‌ను సిద్ధం చేస్తోందట. ఇటీవలే మైత్రి మూవీ మేకర్స్ ప్రతినిధులు షారుఖ్ ఖాన్‌ను కలిసి ప్రాజెక్ట్ గురించి చర్చలు జరిపినట్లు సమాచారం.

ఈ భారీ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించడానికి దర్శకుడిగా బుచ్చిబాబును ఎంపిక చేసినట్టు సమాచారం. 'ఉప్పెన' నుంచి 'పెద్ది' వరకు తన పనితీరుతో ఆకట్టుకున్న బుచ్చిబాబు.. షారూఖ్ లాంటి స్టార్‌ని డైరెక్ట్ చేయడం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాలలో చర్చనీయాంశం అయింది.

## శ్రీవారిని దర్శించుకున్న అంజలి

కలియుగ దైవం తిరుమల శ్రీవారిని నటి అంజలి, నటుడు శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో వీరిద్దరూ కలిసి స్వామివారి దివ్య దర్శనంలో పాల్గొన్నారు. దర్శనం పూర్తయిన తర్వాత రంగనాయకుల మండపంలో పండితులు వారికి ఆశీర్వచనాలు అందించి స్వామివారి పవిత్ర తీర్థం ప్రసాదాలు సమర్పించారు. 'గీతాంజలి', 'గీతాంజలి మళ్లీ వచ్చింది' వంటి సూపర్‌హిట్ చిత్రాలతో నటి అంజలి, నటుడు శ్రీనివాస్‌రెడ్డి ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకున్న విషయం అందరికీ తెలిసిందే.

## అలనాటి నటి కామినీ కౌశల్ కన్నుమూత

హిందీ చిత్రసీమలో దాదాపు ఏడు దశాబ్దాల పాటు నటిగా తనదైన ముద్ర వేసిన కామినీ కౌశల్ (98) కన్నుమూశారు. 1946 నుండి 1963 వరకూ కథానాయికగా రాణించిన ఆమె ఆ తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్టుగా కొనసాగారు. చివరగా కామినీ కౌశల్... షాహిద్ కపూర్ 'కబీర్ సింగ్' లో నటించారు. తెలుగు 'అర్జున్ రెడ్డి'లో కాంచన పోషించిన హీరో నానమ్మ పాత్రను హిందీలో ఆమె చేశారు. ఆ తర్వాత అమీర్ ఖాన్ 'లాల్ సింగ్ చద్దా' లో గెస్ట్ అప్పీయరెన్స్ ఇచ్చారు. దీనికి ముందు ఆమె 'చెన్నయ్ ఎక్స్ ప్రెస్'లోనూ నటించారు.1927 ఫిబ్రవరి 24న కామినీ కౌశల్ లాహోర్ ఓ ఉన్నత విద్యావంతుల కుటుంబంలో జన్మించింది. ఆమె అసలు పేరు ఉమ. తొలిసారి ఆమె 1946లో 'నీచ నగర్' సినిమాలో నటించింది.

## ధాన్యం చోరీ కేసులో ఇద్దరు అరెస్టు,రిమాండ్ కు తరలింపు



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 14/అక్షరం న్యూస్

సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. టాటా,అశోక్ లేలాండ్ కంపెనీ లారీల్లో కేసముద్రం శివారు వెంకటగిరి పరిధిలోని యహెూవా రైస్ మిల్ ఓనర్ బిర్రు సందీప్.తనకు బయ్యారం ఏఎంసి గోధం నుండి వడ్లు తీసుకురావడానికి మహబూబాబాద్ మండలం ముడుపుగాళ్ళు గ్రామానికి చెందిన లారీ డ్రైవరు, ఓనర్ ఆజ్మీర కృష్ణ కుమార్ కు చెందిన రెండు లారీ లు (టాటా, అశోక్ లేలాండ్ కంపెనీ) వడ్లను బయ్యారం ఏఎంసి నుండి తరలించడానికి ఒప్పందము చేసుకున్నారు. ఈక్రమంలో ఉండి మోసపూరిత ఆలోచనలతో ఆక్రమార్గం లో సంపాదించాలని అక్టోబర్ 27, నవంబర్ 03 తేదిన రెండు ట్రిప్ లలో వడ్లు తరలిస్తుండగా మార్గమధ్యం లో లారీ యజమాని ఆజ్మీర కృష్ణ కుమార్,అతని డ్రైవరు భూక్యా చక్రులు కలిసి 201 వడ్ల బస్తాలు లోడ్ నుండి దొంగిలించి మహబూబాబాబ్ వ్యవసాయ మార్కెట్ యందు వేరే రైతుల పేర్ల మీద అమ్మరు. అమ్మగా వచ్చిన 1,26,000 రూపాయలు తమ అవసరాలకి వాడుకున్నారు. ఇట్టి ఘటన పై బిర్రు సందీప్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొనీ విచారణ చేపట్టినట్లు సీఐ వివరించారు. కేసముద్రం ఎస్.ఐ లు క్రాంతి కిరణ్,నరేశ్ లు,సిబ్బందితో కేసముద్రం మార్కెట్ వద్ద వెహికలే చెకింగ్ చేస్తూండగా పైన తెలిపిన కేసు కు సంబంధించిన నిందితులు లారీ డ్రైవరు,ఓనర్ ఏ -1 ఆజ్మీర కృష్ణ కుమార్, మహబూబాబాద్మండలం,జాంగిలిగొండ ఏ -2 :- భూక్యా చకృలను కేసముద్రం మార్కెట్ వద్ద అదుపులోకి తీసుకొని పంచుల సమక్షంలో నేర ఒప్పుకోగా,స్వాదిన పంచనామా నిర్వహించి ఇట్టి నేరంలో ఉపయోగించిన రెండు లారీ లను స్వాధీనపరుచుకొని నిందితులను కోర్టు లో రిమాండ్ నిమిత్తంహాజరు పరచడం ఐనదనీ సీఐ తెలిపారు.

## ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు చెట్లు పెరగకుండా యజమానులే చూసుకోవాలి



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తమ ప్లాట్ లో పిచ్చి చెట్లు పెరగకుండా , నీరు నిలిచిపోకుండా జాగ్రత్తలు చేపట్టాలని ఖాళీ స్థలాల యజమానులను అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ కోరారు. పొదలు పెరిగి , మురుగు నీరు నిలిచి దోమల పెరుగుదలకు , పందుల ఆవాసాలకు కారణమవుతున్న ఖాళీ స్థలాలను గుర్తించి సదరు ప్లాట్ల యాజమనులకు నోటీసులు జారీ చేస్తున్నామని తెలిపారు. నోటీసు అందిన వారం రోజుల్లోగా శుభ్రంగా ఉంచుకోలేని పక్షంలో వారిపై తెలంగాణ మునిసిపాలిటీల చట్టం %-% 2019 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ ముస్తాబాద్ మండలం లో ఘనంగా బాలల దినోత్సవం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -14(అక్షరం న్యూస్ )

భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించే బాలల దినోత్సవం ముస్తాబాద్ మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారుపలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని చేపట్టగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి సహచరులకు పాఠాలు బోధించారు. విద్యార్థులు ప్రముఖుల వేషధారణలతో అలరించారు.ఈ సందర్భంగా పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని అన్నారు. విద్యార్థులకు నెహ్రూ జీవితం గురించి వివరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం నెహ్రూ చేసిన పోరాటం, స్వాతంత్ర్యం అనంతరం దేశానికి ప్రధానమంత్రిగా నెహ్రూ చేసిన సేవలను విద్యార్థులకు తెలియచెప్పారు ఆయా పాఠశాలల్లో నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# మెనూర్ ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహణ





మద్నూర్ /నవంబర్ 14 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం మెనూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించడం జరిగిందని హెడ్ మాస్టర్ రాజేంద్ర ప్రసాద్ గౌడ్ తెలిపారు. నవంబర్ 14 (బాలల దినోత్సవం) భారత దేశ తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఏర్పడి పాఠాలను చెప్పడం జరిగింది . పాఠశాలలో 10 వ తగారగతి విద్యార్థులు ఉపాధ్యాయ బాధ్యతలు చేపట్టి ఆయా క్లాసులలో పాఠ్య బోధనలు (పాఠాలు ) తమ యొక్క జ్ఞానంతో తోటి విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల పాఠాలు చెప్పడం జరిగింది. పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా నూతన ఉపాధ్యాయులతో పాఠశాలలో మంచి వాతావరణం ఏర్పడటం జరిగింది. ఉపాధ్యాయులు అయినా విద్యార్థులు కూడా మేము కూడా ఉపాధ్యాయ వృత్తి ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే విధానంగా వారికి సులభమైన పద్ధతుల ద్వారా పాఠ్యము బోదించడం జరిగిందని నూతన ఉపాధ్యాయులు సంతోషం హర్షం వ్యక్తం చేయడం జరిగింది. హెడ్ మాస్టర్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ నవంబర్ 14 రోజున ఆయా క్లాసుల విద్యార్థులు ముందుకు వచ్చి మేము కూడా ఉపాధ్యాయ వృత్తి చేపట్టడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు కూడా క్లాసు రూమ్ లో బోర్డ్ వద్దకు వచ్చి పాఠాలు చెప్పడం వలన వారికి ఆత్మ విశ్వసం, ధైర్యం కలుగటం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు కూడా ఆయా క్లాసులలో భయం లేకుండా తోటి విద్యార్థులకు మంచి బోధనలు అందించడం జరిగిందని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా 10 వ తరగతి విద్యార్థిని వైభవి మాట్లాడుతూ పాఠశాల ప్రాంగణంలో తోటి విద్యార్థులు నవంబర్ 14 న ఉపాధ్యాయ వృత్తి చేపట్టడం మాకు సంతోషం తో పాటు మాకు ధైర్యం, సాహసం కలిగిందని తెలిపారు. విద్యార్థులకు ఏ పద్ధతి ద్వారా వారికి పాఠాలు బోధిస్తేయ్ విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థం అవుతాయి అనే విధానం ద్వారా వారికి పాఠాలు చెప్పడం జరిగిందని తెలిపారు. ఈ రోజు తో పాటు ప్రతి రోజు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను క్రమ శిక్షణ, ఇష్టం తో పాఠాలు వింటే మనకు తొందరగా పాఠాలు అర్థం కావడం జరుగుతుందని తెలిపారు. మొట్ట మొదటగా క్లాసులలో విద్యార్థులు అల్లరి చేయకుండా క్రమ శిక్షణ విధానం అలవాటు చేసుకుంటే ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు తొందరగా అర్థం కావడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల నుండి ఇంటికి వెళ్ళాక ఇచ్చినటువంటి హెూమ్ వర్కును ఎప్పటి అప్పుడు పూర్తి చేసుకోవాలని, కొంత సమయం తీసి చదువు పట్ల అలవాటు ఏర్పర్చుకోవాలని కోరారు.?ప్రతి సంవత్సరం నవంబర్ 14న మనం బాలల దినోత్సవాన్ని జరుపుకుంటాం. ఈ రోజు మన దేశ తొలి ప్రధానమంత్రి, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారి పుట్టినరోజు. పిల్లలంటే ఆయనకు ఎంతో ప్రేమ. అందుకే పిల్లలందరూ ఆయన్ను ప్రేమగా 'చాచా నెహ్రూ' అని పిలిచేవారు.?నెహ్రూ గారు "పిల్లలే దేశ భవిష్యత్తు" అని చెప్పేవారు. ఈ రోజు మనం కేవలం పండుగ చేసుకోవడం మాత్రమే కాదు, వారి కలలను సాకారం చేసుకోవడానికి, మంచి విద్యను అభ్యసించడానికి, మరియు మంచి పౌరులుగా ఎదగడానికి సంకల్పం చేసుకోవాల్సిన రోజు.?పిల్లలమైన మనం బాగా చదవాలి, పెద్దల పట్ల గౌరవం చూపాలి, మంచి విలువలతో పెరగాలి. ఆటపాటల్లో కూడా చురుగ్గా పాల్గొని, మన బాల్యాన్ని అందమైన జ్ఞాపకంగా మార్చుకోవాలి.?చివరిగా, ఈ గొప్ప రోజున మనకు ఇంత మంచి అవకాశం కల్పించిన మెనూర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం సభ్యులకు మా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వైభవి తన సంభాషణ ద్వారా తోటి విద్యార్థులకు తెలియ జేయడం జరిగింది. నవంబర్ 14 న ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం సభ్యులు వారికి పెన్నులు బహుమతులు అందజేశారు.

# ఎన్టీపీసీ రామగుండం లో ఘనంగా 48వ రైజింగ్ డే వేడుకలు త్వరలోనే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం ఏర్పాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమంత



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి రామగుండం 48వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ లాన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, దీప్తి మహిళా సమితి సభ్యులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది, వివిధ యూనియన్లు మరియు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చంద్రన్ కుమార్ సామంతా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్టీపీసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీపీసీ గీతం వందేమాతరం ఆలపించబడింది.కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు రామగుండం ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ సి సిగ్దర్. గుర్తింపు యూనియన్ బి ఎం ఎస్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సాగర్ రాజు ఐఎన్టియూసీ కార్యదర్శి ఆరేపల్లి రాజేశ్వర్ వేముల కృష్ణయ్య అధికారుల సంఘం అధ్యక్షులు మహేందర్ కార్యదర్శి నితీష్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు నవనీత్ రాథోడ్ సిఐఎస్ఎఫ్ కమాండెంట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రసంగాలలో ఐక్యత, క్రమశిక్షణ, సంస్థాభివృద్ధి, సేవా విలువల ప్రాముఖ్యతను తెలియజేశారు.సైబర్ సెక్యూరిటీ క్విజ్‌లో విజేతలకు పురస్కారాలు అందజేయగా, రాష్ట్రీయ కర్మయోగి జనసేవ లార్జ్ స్కేల్ ట్రైనింగ్ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించిన లీడ్ %౧% మాస్టర్ ట్రైనర్లను కూడా సత్కరించారు.ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్, మాట్లాడుతూ ఎన్టీపీసీ రామగుండం ఉద్యోగుల నిరంతర కృషిని అభినందించారు. సంస్థ సేవా భావం, క్రమశిక్షణ, అత్యుత్తమత వంటి విలువలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. సంస్థ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రశంసిస్తూ, ఉద్యోగులు మరియు సమాజాభివృద్ధిపట్ల ఎన్టీపీసీ యొక్క కట్టుబాటును పునరుద్ఘాటించారు. తెలంగాణ థర్మల్ ప్రాజెక్టులో మూడు యూనిట్లకు పర్యావరణ అనుమతులు లభించాయని తెలిపారు. విద్యుత్తు డిమాండ్ లేకపోవడంతో కొంత మెరకు ఉత్పత్తి తగ్గిందని అన్నారు. త్వరలోనే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం ప్లాంట్ నిర్మిస్తున్నామని, కార్పోరేటెడ్ బ్రిక్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

కార్యక్రమం ధన్యవాదాలతో ముగిసింది. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బెలూన్లు ఎగురవేశారు. కేక్ కట్ చేశారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ విజయం

### మంత్రి వివేక్ వెంకటస్వామి సన్మానించిన వంశీ యువసేన టీమ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయాన్ని సాధించారు. ఈ విజయానికి కీలకంగా పనిచేసిన మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి ని గడ్డం వంశీ యువసేన సభ్యులు జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ క్లబ్‌లో ప్రత్యేకంగా సన్మానించారు. ఉపఎన్నికలో విజయాన్ని అందించేందుకు మంత్రి వివేక్ అహర్నిశలు శ్రమించి, పార్టీ కార్యకర్తలను ఏకతాటిపైకి తెచ్చి సమన్వయం చేసిన తీరు విస్తృతంగా ప్రశంసలు పొందుతోంది. శుక్రవారం గెలిచిన అనంతరం

వంశీ యువసేన టీమ్ %-% జావిద్, శ్రవణ్ తాని, శంకర్, శారూ, శరత్, జాలి తదితరులు మంత్రి వివేక్ వెంకటస్వామి కి అభినందనలు తెలియజేశారు. ఉపఎన్నికల సమయంలో తమతో కలిసి పనిచేసిన నాయకత్వం, మార్గదర్శనం, పట్టుదల విజయానికి మూలస్తంభాలని వారు పేర్కొన్నారు.సన్మానం అనంతరం నేతలు మాట్లాడుతూజూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, పారదర్శకత, సేవాభావాన్ని నమ్మి కాంగ్రెస్‌కు గెలుపు కట్టబెట్టారని, ఈ విశ్వాసాన్ని నిలబెట్టేలా పనిచేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విజయంపై మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సాధించిన విజయాన్ని పురస్కరించుకుని, రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని కలిసి కృతజ్ఞతగా సన్మానించారు.

ఉపఎన్నిక ప్రచారంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. బీసీ తరగతి అభ్యర్థి నవీన్ యాదవ్‌కు జూబ్లీహిల్స్ ప్రజలు భారీ మెజారిటీతో ఆశీర్వాదం అందించడం ప్రజల ప్రజాపాలనపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని నేతలు అభిప్రాయపడ్డారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పారదర్శక పాలన, ప్రజల నమ్మకాన్ని మరింత బలపరిచిందని ఈ గెలుపు సూచించింది.

ఎన్నికల విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, అభిమానులందరికీ ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని నాయకులు స్పష్టం చేశారు.



# 1400 సంవత్సరాల పూర్వమే మత్తును నిషేధించిన ప్రవక్త మహమ్మద్ (స.అ.సం )

- డ్రగ్స్ కు బానిసవ్వడం వల్ల సమాజం చెడిపోతుంది , కుటుంబాలు, సంబంధాలు, ఆర్థిక స్థితి నశిస్తుంది.
- డ్రగ్స్ కు తమ పిల్లలు బానిసలు కాకుండా తల్లి తండ్రుల పర్యవేక్షణ అవసరం
- డ్రగ్స్ కు బానిసైనా పిల్లలు చేయిదాటిపోవడమే కాదు అసాంఘీక శక్తులుగా మారే ప్రమాదం ఉంది
- డ్రగ్స్ వాడటం ఆత్మహానితో సమానం,
- ఇది ఖురాన్ ఆజ్ఞకు వ్యతిరేకం జామియా మస్జిద్ ఇమామ్ : ముఫ్తీ యాకూబ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 14/ అక్షరం న్యూస్: డ్రగ్స్ కు బానిసవ్వడం వల్ల సమాజం చెడిపోతుందనీ , కుటుంబాలు రోడ్డున పడతాయని, సంబంధాలు తెగిపోయి ఆర్థిక స్థితి నశిస్తుందనీ అందుకే జీవితాన్ని నాశనం వైపు నెట్టే మత్తును పదార్థాల నుండి యువత దూరంగా ఉండాలని జామియా మస్జిద్ ఇమామ్ మౌలానా ముఫ్తీ యాకూబ్ పిలుపునిచ్చారు. పవిత్ర శు క్రవారం న జామియా మస్జిద్ నందు జరిపిన ప్రసంగంలో ముఫ్తీ యాకూబ్ మాట్లాడుతూ డ్రగ్స్ పై యుద్ధం లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని మనం నివసించే సమాజంలో డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. డ్రగ్స్ పై జిల్లా పోలీసులు చేస్తున్న కృషిని ఆయన ఒక సందర్భంలో కొనియాడారు. ఇస్లాం జీవితం, ఆరోగ్యం, బుద్ధి, ఆచరణలకు అత్యున్నత ప్రాముఖ్యత ఇస్తుంది. ఈ విలువలను రక్షించడానికి దివ్య ఖురాన్ మత్తును పూర్తిగా నిషేధించిందనీ, డ్రగ్స్ కూడా మత్తును కలిగించే పదార్థాలే కావడంతో, ఇవి ఖురాన్ నిషేధానికి పూర్తిగా లోబడి ఉంటాయనీ ఆయన స్పష్టం చేశారు.

ఇస్లాంలో మత్తు పదార్థాలకు చోటు లేదు, ఇది పూర్తిగా నిషేధించ బడింది.

"చిట్టచివరి ప్రవక్త మహమ్మద్ సల్లేల్లాహు అలైహి వసల్లం వారు 1400 సంవత్సరాల క్రితమే మత్తు పదార్థాలను (మద్యం, డ్రగ్స్, జూదం, మొదలైనవి) ఖచ్చితంగా నిషేధించారని"

" మీ చేతులతో మీరే మీ జీవితాలను నాశనం వైపు నెట్టుకోవద్దు.... దివ్య ఖురాన్ ఆ.నెం (195)"

అంటే కుంభకోణాలు, పాపం, మద్యం,స్వార్థం, దుర్వినియోగం, తప్పు పనులు చేయడం ద్వారా మీ జీవితాన్ని, సమాజాన్ని నాశనం చేసుకోవద్దు అని దివ్య ఖురాన్ బోధనలు స్పష్టంగా ఉన్నాయని.

నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్.సి.బి) డేటా ప్రకారం సుమారు 10 కోట్ల మంది డ్రక్స్ కు బానిసలు

మాదకద్రవ్యాలకు బానిసలయ్యే వారి సంఖ్య బాగా పెరిగింది. ప్రస్తుతం దేశంలో దాదాపు10 కోట్ల మంది వివిధ రకాల మాదకద్రవ్యాలకు బానిసలయ్యారు" అని నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్.సీ.బీ) డేటాను ఉటంకిస్తూ ఆయన అన్నారు. డ్రగ్స్ కు బానిసైనా వ్యక్తి చేతిలో ఫోన్ లేకపోయినా ఫోన్ ఉన్నట్లు ఊహించుకోవడం, కిటికీలను ద్వారాలని భావించడం, లేని మనుషులను ఉన్నట్లుగా ఊహించుకోవడం, చిన్న విషయాలకు చిరాకు, కోపం తెచ్చుకుంటారను, వేళకు తినరనీ,ఒక్కోసారి అతిగా తింటారు. వ్యక్తిగత శుభ్రత ఉండదు. చదువు, పనితీరులో వెనకబడుతుంటారు. ఏకాగ్రతను కోల్పోతారు. పరధ్యానంలో ఉంటారు. విపరీతమైన దూకుడు ప్రదర్శిస్తారు. నలుగురిలో కలిసేందుకు ఇష్టపడరు. తల్లిదండ్రుల కళ్లల్లోకి సూటిగా చూడలేక పోతారు. ఇలాంటి లక్షణాలుంటే డ్రగ్స్ తీసుకుంటున్నారని అనుమానించొచ్చునని పేర్కొన్నారు.

## డ్రగ్స్ పై యుద్ధంలో తల్లి తండ్రులదే కీలక పాత్ర

డ్రగ్స్ పై యుద్ధంలో తల్లిదండ్రులదే కీలక పాత్ర అని ముఫ్తీ యాకూబ్ అన్నారు. పిల్లలపై తల్లిదండ్రులు డేగలా ఒక కన్నేసి వారి ప్రవర్తనను కనిపెట్టాలని, పిల్లలు ఎక్కడికి, ఎవరితో వెళ్తున్నారు తిరిగి ఇంటికెప్పుడొస్తున్నారు..? ఎవరితో మాట్లాడుతున్నారు? ఏం తింటున్నారు? ఏం తాగుతున్నారు? ఎలాంటివారితో స్నేహం చేస్తున్నారు? చదువు వల్ల ఒత్తిడి పెరుగుతుందా? వంటి అంశాలను తల్లిదండ్రులు సమయం వెచ్చించి తెలుసుకోవాలి. లేదంటే పిల్లలు చేయిదాటిపోవడమే కాదు అసాంఘీక శక్తులుగా మారే ప్రమాదం ఉందనీ , డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలనీ , అసాంఘిక శక్తులను గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

# ర్యాగింగ్ అనేది నేరం పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తప్పవు

- ర్యాగింగ్ భూతం నుండి విద్యార్థుల భద్రతకి అత్యంత ప్రాధాన్యత : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూలి

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మెడికల్ కళాశాల లో ర్యాగింగ్ అనే ఆలోచన విద్యార్థులలో లేకుండా పూర్తిగా నిరోధించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ గోదావరిఖని లోని సింగరేణి మెడికల్ కళాశాలలో పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, పెద్దపల్లి జోన్ షీ టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య సాన్నిహిత్యం, ఒకరిపై ఒకరు గౌరవం, ర్యాగింగ్ వల్ల తీసుకొనే చట్టపరమైన చర్యలు, శిక్షలు, ర్యాగింగ్ కి పాల్పడడం వలన కలిగే వ్యక్తిగత హానికర పరిణామాల గురించి, బాధితులకు అందుబాటులో ఉన్న పోలీస్ హెల్ప్‌లైన్ సేవల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్జ హాజరయ్యారు.

లిగోదావరిఖని ఏసీపీ రమేష్ మాట్లాడుతూ... సీనియర్ విద్యార్థులు జూనియర్లకు సహాయం చేయాలి, మార్గనిర్దేశనం ఇవ్వాలి, ప్రోత్సహించాలి ,బాధ పెట్టరాదు.క్రమశిక్షణ, మంచి సత్సంబంధాలు, పరస్పర గౌరవం, ఎలాంటి భయలు లేకుండా, సురక్షితమైన వాతావరణంలో అందరూ కలిసి ఉండాలని ఏసీపీ రమేష్ తెలిపారు.

ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్జా మాట్లాడుతూ.... ర్యాగింగ్ కి పాల్పడడం అనేది ఏ రూపంలోనైనా నేరం. ర్యాగింగ్ కి పాల్పడితే కేసులు నమోదు చేసి, జైలుశిక్ష, కళాశాల నుండి సస్పెన్షన్/తొలగింపు వరకూ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని సీపీ గారు అన్నారు. మీ తల్లితండ్రులు మీపై పెట్టుకొన్న ఆశలు, కన్నా కలలు, మీరు ఎంచుకొన్న లక్ష్యాలు అర్ధతరంగా ముగిసిపోయి మీ భవిష్యత్తు నాశనం అవుతుంది అని తెలిపారు. ఎవరైనా ర్యాగింగ్‌కు గురైతే ఆత్మస్థైర్యం కోల్పోవడం, తరగతులకు రావడానికి భయపడడం, మానసికంగా కృంగిపోయి బాధపడకుండా ధైర్యంగా ఎటువంటి భయం లేకుండా వెంటనే పోలీసులకు/యాంటీ ర్యాగింగ్ కమిటీకి సమాచారం ఇవ్వాలి అని సూచించారు. దేవుని ప్రార్థిస్తే వరాలు ఇస్తాడో లేడో కానీ, లి"వైద్యో నారాయణ హరి"లి అంటే వైద్యులు నారాయణునితో (దేవునితో) సమానమని అర్థం. ఈ సూక్తి వైద్య వృత్తి యొక్క గొప్పతనాన్ని, ప్రాముఖ్యతను, మరియు వైద్యులు మానవ జీవితాన్ని రక్షించే దైవంతో సమానమని అందరి నమ్మకం కాబట్టి ఏలాంటి డ్రగ్స్ లకు అలవాటు పడడం కానీ, ర్యాగింగ్ పేరుతో ఇతరులని మానసికంగా బాధ పెట్టడం కానీ, ఇతరులు ఇబ్బంది పడేలాగా చేయడం గానీ, గంజాయి, డ్రగ్స్ వంటివి తీసుకుంటే ఏలాంటి ప్రమాదం పొంచి ఉన్నదనేది మీకు బాగా తెలుసు, అలాంటి వాటికి ఎవరైనా మీ తోటి వారు ఆకర్షితులు కాకుండా బంగారు భవిష్యత్తుకు బాటలకు వేసుకొవాలి అని తెలిపారు.క్యాంపస్ మొత్తం సీసీ కెమెరాలతో నిఘా ఉందని, క్యాంపస్ చుట్టూ పోలీస్ ప్యాట్రోలింగ్, ప్రత్యేక నిఘా కొనసాగుతుంది అని పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. విద్యార్థుల భద్రత అత్యంత ప్రాధాన్యత అని ర్యాగింగ్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసు%-%కళాశాల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.




విద్యార్థులకు డ్రగ్స్ దుర్వినియోగం, ముఖ్యంగా గంజాయి వినియోగం వల్ల కలిగే సమస్యలు, చట్టపరమైన శిక్షలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. గంజాయి వినియోగం, నిల్వ, రవాణా, విక్రయం కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు . సైబర్ నేరాల పెరుగుతున్న నేపథ్యంలో అకౌంట్ హ్యాకింగ్, ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింక్స్, ఫిషింగ్ వంటి ఘటనలపై జాగ్రత్తలు పాటించాలి అని , అనుమానాస్పద వెబ్‌సైట్లు, లింకులు మరియు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే మెస్సేజ్ క్లిక్ చేయకూడదని సూచించారు. సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం 1930 సైబర్ హెల్ప్‌లైన్ ను సంప్రదించవచ్చని సూచించారు .విద్యార్థులు బాధ్యతాయుతంగా ప్రవర్తించి, డ్రగ్స్ మరియు సైబర్ ప్రమాదాల నుంచి దూరంగా ఉండాలని, సమాజంలో అవగాహన పెంచడంలో భాగస్వాములు కావాలని పోలీసులు పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి నాగేంద్ర గౌడ్ , మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ , గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, సునీత, ఎన్. జి ఓ, ఎస్సై అనూష, పెద్దపల్లి జోన్ షీ టీమ్ ఇన్చార్జి ఎస్ ఐ లావణ్య, షీ టీమ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మెడికల్ కళాశాల ప్రొఫెసర్స్, విద్యార్థులు 500 మంది పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ విజయం: ముస్తాబాద్ లో సంబరాలు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-14(అక్షరం న్యూస్)

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుతో ముస్తాబాద్ మండల కేంద్రం లో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు

బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ సందర్భంగా యెల్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా.. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని అన్నారు. ఉప ఎన్నిక ఫలితాలు చూసైనా ఆ రెండు పార్టీలు బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు అయ్యాయని ఆరోపించారు. బీఆర్ఎస్ గెలుపు కోసం బీజేపీ పని చేసిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటైనా.. ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఆదరించి ఆశీర్వదించారన్నారు. ఈ సందర్భంగా ఆయన జూబ్లీహిల్స్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలు ఏవైనా.. గెలుపు మాత్రం కాంగ్రెస్ దే అని అన్నారు. మున్ముందు జరిగే ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 19న హైదరాబాద్‌లో జరుగనున్న కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభకు తరలిరండి



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో భారత విప్లవోద్యమ ప్రముఖ నాయకులు, ప్రతిఘటన పోరాట రూప శిల్పి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను నవంబర్ 19న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్లు పార్టీ నేతలు తెలిపారు.ఈ సందర్భంగా రామగుండం అంబేద్కర్ చౌక్ వద్ద వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు కొల్లూరి మల్లేష్, మేరుగు చంద్రయ్య, పైడిపెల్లి రమేష్ మాట్లాడుతూపిడిత ప్రజల విముక్తి కోసం కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నిస్వార్థంగా పోరాడిన తీరు నేటికీ విప్లవోద్యమానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.దేశంలో కొనసాగుతున్న అర్ధవలస%-%అర్ధభూస్వామ్య వ్యవస్థను అంతం చేయాలన్న లక్ష్యంతో సిపి రెడ్డి సహా వేలాది మంది అమరులు చేసిన త్యాగాలను గుర్తుంచుకోవడం కోసం వర్ధంతి సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విప్లవ శ్రేణులు, ప్రజాస్వామ్య వాదులు, ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఆరుముల్ల తిరుపతి, బొంతు ఆనంద్, ఈదునూరి బాబు, ఇరికిల్ల శంకర్, మోటం కుమార్, జి. భూమయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-14(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. ప్రారంభంలో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి చిన్నారులను ఎంతో ప్రేమించే నెహ్రూ జన్మదినాన్ని "బాలల దినోత్సవం"గా జరుపుకోవడం ఎంత ముఖ్యమో అధ్యాపకులు పిల్లలకు వివరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి మాట్లాడుతూ... పిల్లల్లో దేశభక్తి, సేవాభావం, క్రమశిక్షణ వంటి విలువలను మరింత బలపరిచెందుకు నృత్యాలు,గీతాలు, డ్రాయింగ్ ఆహ్వానపత్రిక ప్రదర్శనలు విద్యార్థుల ప్రతిభను ప్రతిబింస్తాయని, అన్నారు.ఈ బాలల దినోత్సవం పిల్లలలో కొత్త ఉత్సాహాన్ని నింపి, వారి భవిష్యత్తుకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ... ఉత్సాహంగా బాలల దినోత్సవం



కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 14 (అక్షరం న్యూస్)

కరీంనగర్ పట్టణంలోని వాణినికేతన్ కిడ్స్ కేర్ పాఠశాలలో జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కారించుకుని శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఉపాధ్యాయుల వేషధారణతో విద్యార్థులు స్వయం పరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించి చక్కటి బోధనలతో ఆకట్టుకున్నారు.పాఠశాల డైరెక్టర్ రేణుక మాట్లాడుతూ.... సున్నిత మనసు గల పిల్లలను ఆదరించి ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని తెలిపారు.ప్రిన్సిపాల్ కోట లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.... పిల్లలంటే ఇష్టపడే చాచా నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని నేటి బాలలే రేపటి పౌరులని తెలిపారు.పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులను సత్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థుల ఉపన్యాసాలు, గీతాలు, నృత్యాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రేణుక, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ డయాబెటిక్ దినోత్సవం సందర్భంగా సురక్ష హాస్పిటల్ లో ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు..



హుస్నాబాద్/సిద్దిపేట నవంబర్ 14(అక్షరం న్యూస్)

ప్రపంచ డయాబెటిక్ దినోత్సవం "సందర్భంగా సురక్ష హాస్పిటల్ మరియు హుస్నాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,ఉదయం 6:30 -8:00 గంటల వరకు ఎల్లమ్మ చెరువు,ఆరోగ్య వేదిక వద్ద డయాబెటిక్ స్క్రీనింగ్ మరియు బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భముగా సురక్ష హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సతీష్ మాట్లాడుతూ రక్తములో చక్కెర స్థాయిలు పెరగడం వలన డయాబెటిక్ వస్తుందని అన్నారు.డయాబెటిక్ వ్యాధి లక్షణాలు కలిగినవారికి ఆకలి ఎక్కువగా ఉండడం, అతిగా నీరు తాగడం,అతిగా మూత్రం రావడం బరువు తగ్గడం,చెమటలు,తలతిరగడం, వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి అన్నారుడయాబెటిక్ వ్యాధిని అశ్రద్ధ చేస్తే,కంటి చూపు మందగించడం (డయాబెటిక్ రెటినోపతి) శరీరంలో స్పర్శ లేకపోవడం (డయాబెటిక్ న్యూరోపతి),మూత్రపిండ సమస్యలు (డయాబెటిక్ నెఫ్రోపతి) ,గుండె వ్యాధులు వంటి దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారుకుటుంబంలో తల్లి తండ్రులకు డయాబెటిక్ ఉన్న ,అతిగా బరువుఉండడం, ధూమపానం, మద్యపానం,శారీరక శ్రమ లేకపోవడం వంటి వారికి డయాబెటిక్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది అన్నారు.కావున ప్రతి ఒక్కరూ 3 నెలలకు ఒకసారి డయాబెటిక్పరీక్షలు చేయించుకోవాలన్నారు.ఈ సందర్భంగా 60-70 మందికి డయాబెటిస్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సురక్ష హాస్పిటల్ సిబ్బంది,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 2కె రన్ వాల్ పోస్టర్ రిలీజ్ చేసి 2కె వాక్ చేసిన ఐఎంఏ వైద్యులు

- బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి హరీష్ వర్మ అప్పాని.

కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 14/అక్షరం న్యూస్: జమ్మికుంట పట్టణంలో ఐఎంఏ ఆధ్వర్యంలో 2కె రన్ వాల్ పోస్టర్ ను ఘనంగా ఆవిష్కరించి, 2కె నడక నిర్వహించారని బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి హరీష్ వర్మ అప్పని అన్నారు. ఈ సందర్భంగా హరీష్ మీడియాతో మాట్లాడుతూ డాక్టర్లు జ్ఞానవంతులని వారు ప్రజలకు చెప్పేదొకటి చేసేది ఒకటి అనే రీతిలో 2కే రన్ కార్యక్రమం నిర్వహించారని ఈ కార్యక్రమాన్ని చూసిన ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారని అన్నారు. వాకింగ్ కు, రన్నింగ్ కు తేడా తెలియకుండా వైద్యులు ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడానికి చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని హరీష్ వర్మ అన్నారు. ప్రజలకు మీరు ఏమైనా మేలు చేయాలనుకుంటే మీ ఆసుపత్రులకు వచ్చే రోగులకు ఉచితంగా వైద్యాన్ని అందించండి, టెస్టుల పేరుతో ప్రజలను నిలువు దోపిడి చేయకుండా మెరుగైన వైద్యాన్ని తక్కువ ఖర్చుతో అందిస్తే మిమ్మల్ని ప్రజలు దేవులుగా భావిస్తారని హరీష్ వర్మ అన్నారు.

# ఘనంగా పాల్ రాజ్ జయంతి వేడుకలు

- విజయవంతమైన మెడికల్ క్యాంపు
- 250 మందికి పరీక్షలు ,మందులు అందజేత
- క్యాంపులో పాల్గొన్న నేతాజీ,రాధా హాస్పిటల్స్



భద్రాద్రి కొత్తగూడెం /భద్రచలం/ నవంబర్ 14/ అక్షరం న్యూస్ :

పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల ఫౌండర్,వేమూరు మాజీ శాసనసభ్యులు దివంగత డాక్టర్ సతీష్ పాల్ రాజ్ 80వ జయంతి వేడుకలు ఆయన కుమారుడు క్రాంతి విద్యాలయం డైరెక్టర్ సోమరౌతు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాల్ రాజ్ జయంతిని పురస్కరించుకొని స్థానిక క్రాంతివిద్యాలయంలో నేతాజీ హాస్పిటల్, రాధా హాస్పిటల్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపు నందు ఎముకల వైద్యులు డాక్టర్ హేమంత్, లాప్రోస్కోపిక్ సర్జన్ జి.శ్రీనివాస్ , స్త్రీ ప్రసూతి వైద్యులు డాక్టర్ అలీనా శాంతి రోగులను పరీక్షించారు. నేతాజీ హాస్పిటల్ వారు ఉచితంగా షుగర్, 2500/- విలువ కలిగిన ఎముకల సాంద్రత పరీక్షలను నిర్వహించారు. రాధా హాస్పిటల్స్ వారు ఈ సి జి ,రక్త పరీక్షలు ఉచితంగా అందించారు. 250 మంది పరీక్షలకు హాజరు కాగా వారందరికీ టానిక్స్ , మందులు ఉచితముగా అందించటం జరిగింది . యస్.యస్. ఆప్టికల్స్ ఆధ్వర్యంలో 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ సమత మాట్లాడుతూ క్రాంతి విద్యాలయం చదువులతో పాటు సామాజిక సేవలో కూడా ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కమల, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు సోమశేఖర్ , వెంకటరెడ్డి, నరసారెడ్డి, జిందా , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమణారెడ్డి, క్రాంతి విద్యాలయం అధ్యాపక బృందం ,మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో అట్టహాసంగా చిన్నారుల దినోత్సవం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 14 /అక్షరం న్యూస్ :

స్థానిక లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల్లో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని శ్రీమతి మాగంటి శారద, శ్రీ మాగంటి సాయి సూర్య చేతులు మీదుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలతో సత్కరించి జ్యోతి ప్రజ్వలన గావించి ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి సూర్య మాట్లాడుతూ 1889 నవంబర్ 14 తారీకు న నెహ్రూ జన్మించారని . నెహ్రూ కి పిల్లలు మరియు గులాబీలు అన్న ఎక్కువ ఇష్టమని అందుకే నెహ్రూ జన్మదిన సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటారని, మన దేశ మొదటి ప్రధాని అయిన నెహ్రూ ఆదర్శంగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులు జీవితంలో ఎంతో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు విచిత్ర వేషధారణ మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో వీక్షకులను మంత్ర ముగ్ధులను చేసినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఆల్ పెన్షనర్స్ ఆఫీస్ లో డయాబెటిక్ డే




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 14/ అక్షరం న్యూస్ :

డ యాబెటి క్ డే సందర్భంగా ఈరోజు ఆల్ పెన్షనర్స్ కార్యాలయం లో లయన్స్ తొ లి మహిళాఅధ్యక్షురాలు శ్రీమతి పి. కమల రాజశేఖర్ అధ్య క్షతన జరిగింది.ఈ సమావేశంలో ప్రముఖ పట్టణ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ శివ రామ కృష్ణ ప్రసాద్. మరియు పట్టణ ప్రముఖ డాక్టర్ ఉదయ్ గా ర్లు పాల్గొన్నారు. డయా బెటిక్ వలన కలిగే నష్టాలన వివరిస్తూ ప్రతి ఒక్కరు లైఫ్ స్టైల్ లో మార్పు రావాలని షుగర్ వ్యాధి వలన మన జాగ్రత్త లు తీసుకోక పొతే దాని ప్రభావం. శరీరం లో అన్ని బాగాలపై చూపుతుందని. కళ్ళు. కిడ్నీలు. గుండె. లివరు. తదితర అన్ని బాగా ల మీద పడుతుందన్నారు ప్రతి ఒక్క రు. షుగర్ వ్యాధి ని. ఎ ప్పటి కప్పుడుఅదుపులో ఉంచు కోనేలా చూసుకోవాలని. అన్నారు.ఈ కార్య క్రమంలో శ్రీమతి కమలరాజ శేఖర్. శ్రీమతి నళిని.లయన్స్ సభ్యులు. పెన్షనర్లు. తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పట్టణంలో కోర్టు ఏర్పాటు కొరకు పరిశీలన

- స్థానిక న్యాయవాదులు పాల్గొనండి.
- హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూతల శ్రీనివాస్



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 14/అక్షరం న్యూస్: జమ్మికుంట పట్టణంలో కోర్టు ఏర్పాటు చేయాలని న్యాయవాదులందరూ ఏకతాటిపై నిలబడి పోరాటం చేయగా స్పందించిన ప్రభుత్వం జమ్మికుంట పట్టణంలో కోర్టు ఏర్పాటు కోసం హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జ్ బీ వీ కిరణ్ కుమార్ శనివారం రోజున పట్టణానికి స్థల పరిశీలన బిల్డింగ్ పరిశీలన కొరకు వస్తున్న సందర్భంగా జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, మండల లకు చెందిన న్యాయవాదులు అందరూ తప్పకుండా మధ్యాహ్నం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు హాజరు కావాల్సిందిగా హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూత్ర శ్రీనివాస్ కోరారు.

## బీహార్ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు




కరీంనగర్/జమ్మికుంట/నంబర్ 14/అక్షర న్యూస్:

బీహార్ రాష్ట్రంలో వెలువడిన ఎన్నికల ఫలితాలలో బిజెపి కూటమి 243 సీట్లకు దాదాపు 206 సీట్లలో గెలుపు దగ్గరగా ఉందని హర్షిస్తూ జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద పటాకులు కాల్చి, స్వీట్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా కొలకాని రాజు నాయకులు మాట్లాడుతూ బీహార్ రాష్ట్ర ప్రజలను, దేశ ప్రజలను రాహుల్ గాంధీ దొంగ ఓట్లు అంటూ తప్పుడు ఆరోపణలతో ప్రచారం నిర్వహించారు, కానీ బీహార్ ప్రజలు రాహుల్ గాంధీ ని అదే ఓటు తో తిరస్కరించడం చెంప పెట్టు అని ఎద్దేవా చేశారు, ఇప్పటికైనా ప్రధాన ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ప్రజా తీర్పును, ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని హితవు పలికారు, ప్రజా సంక్షేమం కోసం దేశ భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మోడీ పాలన సాగిస్తున్నారని కొనియాడారు.రానున్న తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బిజెపి పార్టీకి పట్టం కడతారని ఆశా భావం వ్యక్తం చేశారు, ఈకార్యక్రమంలో ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, కోరే రవిందర్, పల్లపు రవి, దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకుర్, కైలాసకొటి గణేష్, తూడి రవించందర్ రెడ్డి, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, బచ్చు శివన్న, శనిగరపు రవి, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, గర్రెపల్లి నిరుప రాణి, ఎదులపురం అశోక్, కొండాపర్తి ప్రవీణ్, అప్పాల రవిందర్,శ్రీవర్తి అఖిల్, పొనగంటి రవి, ఎమనగండ్ల రామస్వామి, యాంసాని సమ్మయ్య, ఆకుల పోచయ్య, తిరుపతి, సిరియాల విజయ్, చందా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ నిర్మాణానికి, పురోభివృద్ధికి జవహర్ లాల్ నెహ్రూ కృషి ఎంతో కీలకం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్
- ఘనంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు.

కరీంనగర్/ఇల్లందకుంట/నవంబర్ 14/అక్షరం న్యూస్:

ఇల్లందకుంట మండల కేంద్రంలో హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ది కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో నెహ్రూ కీలక పాత్ర పోషించారు. ఆయన ఒక గొప్ప నాయకుడు, రచయిత, రాజనీతిజ్ఞుడు. దేశ పురోభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారు.

నెహ్రూ పిల్లలంటే ఎంతో ప్రేమ చూపేవారు. అందుకే ఆయన పుట్టినరోజు అయిన నవంబర్ 14ను దేశవ్యాప్తంగా బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. పిల్లల భవిష్యత్తుకు సరైన విద్య, ఆరోగ్యం, పోషకాహారం చాలా ముఖ్యమని ఆయన నమ్మేవారని అన్నారు.పండిట్ నెహ్రూ ఆదర్శాలను అనుసరిద్దాం. దేశభక్తిని, దయను, విద్య పట్ల గౌరవాన్ని పెంపొందించుకుందాం. ఆ మహా నాయకుని స్ఫూర్తితో ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ



నాయకులుగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కనుమల్ల సంపత్ అన్నం ప్రవీణ్ పెద్ది శివకుమార్ మంకు ఐలయ్య గ్రామ శాఖ అధ్యక్షులు మీసా రాజయ్య, మర్రి వీరారెడ్డి, ఎండి అజ్గర్ పాషా, బండి మల్లయ్య, తోడేటి కిషన్, మూరెడ్ల రమేష్, గోరుకుంట్ల స్వామి, మిట్ట మోహన్ రావు, గూడెపు ఓదెలు, మట్ట అరవింద్ రెడ్డి, కె తిరుపతిరెడ్డి, పైడిపల్లి దేవేందర్, జిల్లెల్ల జలంధర్ రెడ్డి, పెద్ది అభిలాష్, మారెపల్లి వంశీ, రావుల రాజబాబు, కందాల దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు, సిబ్బంది ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలీ



జూలూరుపాడు ,సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డీఎం.హెచ్. ఓ డా. : తుకారం రాథోడ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ సుజాతనగర్/ నవంబర్.14/ అక్షరం న్యూస్ : వైద్యులు, సిబ్బంది ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలనీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ పేర్కొన్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సుజాతనగర్, జూలూరుపాడు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రోగులు అక్కడ పొందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి రికార్డులు, మందుల నిల్వలు, మరియు అందుబాటులో ఉన్న వైద్య సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి వైద్యులు,వైద్య సిబ్బంది విధుల్లో సమయపాలన పాటించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు వైద్యాధికారులు డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ సుందర్ మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాల్వంచ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ పై దాడి చేసిన వ్యక్తికి జైలు శిక్ష

- 10 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చిన ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి : కె.కిరణ్ కుమార్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 14/ అక్షరం న్యూస్: 2021 నవంబరు 26న అర్ధరాత్రి పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ [illegible] ,కానిస్టేబుల్ కృష్ణ ప్రసాద్ లు స్టేషన్ లో విధి నిర్వహణలో ఉండగా , పాల్వంచ ఇందిరా కాలనీకి చెందిన కళానిధి ప్రేమ్ సింగ్ అర్ధరాత్రి పోలీస్ స్టేషన్ లోకి ప్రవేశించి సబ్ ఇన్స్పెక్టర్ రూమ్ యొక్క టేబుల్ పై ఉన్న అద్దాలను పగులగొట్టి ,డ్యూటీలో ఉన్న హెడ్ క కత్తితో డాడీ చేసి ఒకరిని గాయపరిచిన వ్యక్తి పై విచారణలో భాగంగా కోర్టులో ఎనిమిది మంది సాక్షులను విచారించిన అనంతరం కళానిధి ప్రేమ్ సింగ్ పై నేరం ఋజువు కాగా, సెక్షన్ 307 ఐ.పి.సి. ద్వారా ఐదు సం.లు రూ.5,000/- ల జరిమానా, 427 ఐ . పి.సి.ద్వారా సం. 3 లు రూ.2,000/- ల జరిమానా, సెక్షన్ 3 డివియేషన్స్ ఆఫ్ డామేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ యాక్ట్ ద్వారా రెండు సంవత్సరంల జైలు శిక్ష , రూ.3,000/- ల జరిమానా విధిస్తూ , అన్ని శిక్షలు ఏక కాలంలో అనుభవించాలని ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కె.కిరణ్ కుమార్ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారం రాజారావు నిర్వహించగా, కోర్టు నోడల్ ఆఫీసర్ డి.రాఘవయ్య , లైజాన్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్, (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సి. జరుపుల రవి లు సహకరించారు .

## ఘనంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘుల 72వ వార్షికోత్సవం



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 14/అక్షరం న్యూస్: జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘుల 72వ వార్షికోత్సవాలను చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యంలో సహకార సంఘం కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘాల జెండా ను చైర్మన్ సంపత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు సహకార సంఘాల 72వ వార్షికోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ

# పథకాలకు అండగా నిలిచిన జూబ్లీహిల్స్ ప్రజలు

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి
- భారీ మెజార్టీతో జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు
- జమ్మికుంటలో బాణసంచా పేల్చి సీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 14/అక్షరం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో రెండున్నర ఏళ్లలో ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకే జూబ్లీహిల్స్ ప్రజలు అండగా నిలిచి నవీన్ యాదవ్ ను 24 వేల పైచిలుకు భారీ మెజారిటీతో గెలిపించుకున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి అన్నారు. శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠంగా ఎదురుచూసిన జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ ఫలితాలు శుక్రవారం రోజున వెలుబడగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందారు. సందర్భంగా జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ చౌరస్తాలో టపాసులు కాల్చి సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశిని కోటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో జమ్మికుంట నుండి వెళ్లి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించామని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పైన అసత్యపు ఆరోపణలు చేసి ఎన్నికల్లో గెలవాలని చూసినా కానీ జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికే పట్టం కట్టారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల్లో చేయలేని అభివృద్ధిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని రెండున్నర సంవత్సరాల కాలంలోనే అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని గమనించిన జూబ్లీహిల్స్ ప్రజలు ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకొని, రాష్ట్ర ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ప్రజలు అండగా నిలిచారని అన్నారు.రాష్ట్రంలో జరగబోయే జెడ్పిటిసి ,ఎంపిటిసి ,సర్పంచ్ , స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించబోతుందని కోటి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొనగంటి మల్లయ్య, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక, కాంగ్రెస్ పార్టీ నాయకులు అరకాల విరేశలింగం, సాయిని రవి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగే శ్రీకాంత్, పొనగంటి రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోలీసులతో

# పాటు ప్రతి పౌరుడు యుద్ధం చేయాలీ

- డ్రగ్స్ తయారీ,సరఫరా,విక్రయం, వాడకం అనేది క్షమించరాని నేరం జిల్లా జడ్జి : పాటిల్ వసంత్
- డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని ధైర్యంగా పోలీసులకు తెలపాలి జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు
- జిల్లాలోని విద్యా సంస్థలు మరియు హాస్టళ్లలో ప్రత్యేక నిఘా ఉంచాలి .
- డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువత సైనికులుగా పనిచేయాలీ జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.
- లక్ష్మిదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి ప్రకాశం స్టేడియం వరకు పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 14/ అక్షరం న్యూస్ : డ్రగ్స్ రహిత జిల్లాగా చేసేందుకు పోలీసులతో పాటు ప్రతి పౌరుడు యుద్ధం చేయాలనీ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో అక్టోబర్ 15 వ తేదీ నుండి నవంబర్ 14 వరకు నెల రోజుల పాటు చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం పేరుతో అనేక అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. శుక్రవారం కార్యక్రమాన్ని ముగిస్తూ కొత్తగూడెం పట్టణంలోనీ లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి ప్రకాశం స్టేడియం వరకు సాగిన ఈ ర్యాలీలో స్థానికులు, విద్యార్థులు, ప్రజాప్రతినిదులు, పుర ప్రముఖులు తదితరులు బారీ సంఖ్యలో పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సుమారు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ఉధృతంగా నిర్వహించిన “చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం” అవగాహనా కార్యక్రమాల ముగింపు సభ ఈ రోజు జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియంలో అట్టహాసంగా జరిగింది.? ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా జడ్జి పాటిల్ వసంత్, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యలు పాల్గొన్నారు. ఈ నెల రోజుల ప్రచార కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం యువతను, విద్యార్థులను మాదక ద్రవ్యాల (డ్రగ్స్) కోరల నుండి రక్షించడం, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై సమగ్ర అవగాహన కల్పించడం.జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలు ముఖ్యంగా విద్యా సంస్థలు, కళాశాలల్లో పోలీసు అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహనా సదస్సులు, ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు,యువత,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ప్రజా ప్రతినిధులను ఈ అవగాహనా కార్యక్రమాల్లో భాగం చేశారు. ఈ కార్యక్రమ ముగింపు సభలో సుమారుగా 5000 మంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాల్గొన్న వారందరికీ ఆయా స్కూల్లు, కళాశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి అలరించారు.

### ముగింపు వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం ముగింపు సభలో ముందుగా ?జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం అనేది వ్యక్తిగత సమస్య కాదని, ఇది సామాజిక రుగ్మత అని, దీనిపై పోలీసులతో పాటు ప్రతి పౌరుడు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా ఈ చైతన్యం కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ముగింపు వేడుకలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులకు, స్వచ్ఛంద సంస్థలకు, జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.? జిల్లాను డ్రగ్స్ రహిత భద్రాద్రి గా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని ధైర్యంగా తమకు తెలియజేయాలని పోలీసులు కోరారు.

### డ్రగ్స్ సమస్య కేవలం చట్టాన్ని అమలు చేసే సమస్య కాదు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం తరఫున డ్రగ్స్ నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలను,అభివృద్ధికి డ్రగ్స్ లేని సమాజం యొక్క ఆవశ్యకతను వివరించారు. నెల రోజుల పాటు ఎస్పీ సారథ్యలో విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పోలీసు శాఖను మరియు చైతన్యం అవగాహనా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న యువతను, విద్యార్థులను అభినందించారు. డ్రగ్స్ సమస్య కేవలం చట్టాన్ని అమలు చేసే సమస్య కాదని, ఇది సామాజిక, ఆర్థిక అభివృద్ధికి పెద్ద అవరోధమని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో పోలీసులతో పాటు ప్రభుత్వ యంత్రాంగం (విద్య, వైద్యం, సంక్షేమం) చురుగ్గా పాల్గొనాలని నొక్కి చెప్పారు. జిల్లాలోని విద్యా సంస్థలు మరియు హాస్టళ్లలో ప్రత్యేక నిఘా ఉంచాలని, అనుమానాస్పద కార్యకలాపాల గురించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిర్భయంగా అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. యువత డ్రగ్స్‌కు బానిసలు కాకుండా ఉండేందుకు క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి సానుకూల ప్రత్యామ్నాయాలను అలవాటు చేసుకుని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువత సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ బారిన పడిన వారికి సరైన చికిత్స మరియు పునరావాస సౌకర్యాలు కల్పించడానికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.

### డ్రగ్స్ తయారీ,సరఫరా,విక్రయం, వాడకం అనేది క్షమించరాని నేరం జిల్లా జడ్జి : పాటిల్ వసంత్

జిల్లా జడ్జి పాటిల్ వసంత్ మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణకు సంబంధించిన చట్టపరమైన అంశాలు, నేరస్తులకు విధించే శిక్షలు మరియు న్యాయ వ్యవస్థ పాత్ర గురించి వివరించారు.మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన చట్టం ఎంత కఠినంగా ఉంటుందో వివరించారు.?డ్రగ్స్ తయారీ,సరఫరా, విక్రయం మరియు వాడకం అనేది క్షమించరాని నేరం అని నొక్కి చెప్పారు.?ఈ చట్టం కింద నేరం రుజువైతే కఠిన కారాగార శిక్షలు,భారీ జరిమానాలు ఉంటాయని యువతకు సూచించారు.డ్రగ్స్ రహిత సమాజం కోసం న్యాయ వ్యవస్థ ఎల్లప్పుడూ పోలీసులకు,ప్రజలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కృష్ణ గౌడ్, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, సూపరింటెండెంట్ జానయ్య, మున్సిపల్ కమీషనర్ సుజాత, డిఎస్పీలు రెహమాన్, చంద్రభాను, రవీందర్ రెడ్డి, సతీష్ కుమార్, మల్లయ్య స్వామి, అశోక్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609